303770

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడఎడిషన్ మాత్రం (ఆదివారపునంచికతోసహా)

	పోస్టుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సరం చందా	64·50	73·00
అర్ధ సంవత్సరం	32·25	36·50
3 నెలల చందా	16·50	18·25
నెల చందా	5·50	6·25

ఉదయం *** విజయవాడ బుధవారం 18-10-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 192. 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ జ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలని
భా పాలాల్ & సంస్థ
నగలు చేయువారు, రత్నాలు, బజారు, విజయవాడ-3.

ముల్కీ నిబంధనలపై ప్రతిష్టంభన పరిష్కారంలో కేంద్రం తోడ్పాటు

ప్రత్యామ్నాయ ప్రతిపాదనలపై ఢిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు

రాజధాని మార్పు "తీవ్ర పరిష్కారమ"ని కేంద్రమంత్రి శ్రీ మీర్ధా వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబరు 17

సుప్రీంకోర్టు చెల్లుతాయని పేర్కొన్న ముల్కీ నిబంధనలకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలవల్ల కలిగే పరిణామాలను గూర్చి రాష్ట్రప్రభుత్వం మదింపు అందినతరువాత రాష్ట్ర సర్వీసులలో ఏర్పడిన ప్రతిష్టంభన పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తోడ్పడడానికి కేంద్రం సంసిద్ధత తెల్పింది.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తమ మంత్రి వర్గ సహచరులను సంప్రదించేందుకు రేపు హైదరాబాదుకు తిరిగి వెడుతున్నారు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కేంద్ర మంత్రివర్గంలోని రాజకీయ వ్యవహారాల ఉపసంఘం ముందు రేపు ఈ విషయాన్ని ఉంచుతారు.

ఖరారుగా ఎన్నుకునే ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ప్రాతిపదికగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీమ్ కోర్టు తీర్పు ఫలితంగా పర్వీసులలో ఏర్పడిన ప్రతిష్టంభనను పరిష్కరించేందుకు ఆర్డినెన్సులు జారీ చేయవచ్చు.

ఈ సమస్యపై నిన్నరాత్రి జరిగిన చర్చల అనంతర చర్యగా ప్రధానమంత్రి నేడు ముఖ్యమంత్రితోనూ దేశీయ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ రామనివాస్ మిర్ధాతోనూ సమాలోచనలు జరిపారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ మిర్ధా ఈ ఉదయం ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో చర్చలు జరిపారు. ఈ సమస్యపై ఇంతవరకు మంత్రులస్థాయిలో గత మూడు రోజులలో ఎనిమిది గంటలకు పైగా చర్చలు జరిగాయి. శ్రీ రెడ్డి ఈ మధ్యాహ్నం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

రాష్ట్ర రాజధాని తెలంగాణా ప్రాంతంలో ఉన్నందున సచివాలయంలోని ఉన్నతాధికారులు, శాఖాధిపతులు సైతం సుప్రీంకోర్టు తీర్పునుననుసరించి ముల్కీలు అయి ఉండాలి. దానివల్లనే ఇప్పుడు ఈ ప్రతిష్టంభన ఏర్పడింది.

మొత్తం రాష్ట్రానికి ఉమ్మడిగా వర్తించే అధికారులకు ముల్కీనిబంధనలు వర్తింపకుండా చేసేందుకు వీలుగా హైదరాబాద్‌ను "స్వేచ్ఛా మండలం"గా ప్రకటిస్తే దానివల్ల ఏర్పడే ప్రభావాలను ఇప్పుడు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తెలియ జేయాల్సివుంది.

ఈ అధికారులను ముల్కీ నిబంధనలనుంచి మినహాయించడం మరొక ప్రత్యామ్నాయ సూచన. (50 ఏండ్ల క్రితం ముల్కీ నిబంధనలు రూపొందించిన నైజాం ఈ నిబంధనలకు మినహాయింపులు మంజూరు చేసే విశేషాధికారం తనకు వుంచు కున్నారు.)

గత సంవత్సర కాలంగా చర్చింపబడుతున్న ఉద్యోగాల ప్రాంతీయీకరణకు ఏర్పాట్లు చేయడం ఈ సమస్య పరిష్కారానికి ప్రాతిపదికావచ్చు. ఆంధ్ర, తెలంగాణా సీట్లపంచి సంఘాలతో సంప్రతించి ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

శ్రీ మీర్ధా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ జరిగిన సమావేశాలలో సమస్యకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందే సలహా ఆధారంగా కేంద్రం చర్య తీసుకుంటుందని ఆయన అన్నారు.

ఒక పత్రికకు శ్రీ మిర్ధా బదులుచెబుతూ రాజధానిని తెలంగాణా ప్రాంతానికి వెలుపల మరొకచోటుకి తరలించడం "అతిశయమైన పరిష్కారం"కాగలదని అన్నారు.

నిజాం వారసులారా రాష్ట్ర ప్రభుత్వం ముల్కీనిబంధనలకు మినహాయింపులు రూపొందించవచ్చునని ఒక అభిప్రాయం వచ్చినప్పటికీ ఇక్కడ జరిగిన చర్చలు మాత్రం ముల్కీ నిబంధనలను సవరించడం లేదా రద్దు చేయగలిగినది కేంద్ర ప్రభుత్వం మాత్రమేనన్న అభిప్రాయానికి దారి తీసినది.

అయితే ముల్కీలు కానివారిని నియామకాలకు చెల్లవేరవని సవాలు చేయబడిన న్యాయమూర్తులు, అధికారులు తీసుకున్న చర్యలను క్రమబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గానక చేయవలసి వుంటుంది.

శ్రీ మిర్ధా సమక్షంలో జరిగిన చర్చలలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర దేశీయాంగశాఖ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల చిక్కులు ప్రధానికి నివేదన

న్యూఢిల్లీ, అక్టోబరు 17 : ముల్కీ నిబంధనలు చెల్లుతాయని పేర్కొంటూ సుప్రీమ్‌కోర్టు తీర్పు ఇచ్చిన దరిమిలా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వోద్యోగులకు సంబంధించి ఏర్పడిన "ప్రతిష్టంభన"ను ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి నిన్నరాత్రి నివేదించడం జరిగింది.

(తెలంగాణా వ్యవహారాల పరిశీలనకు ఏర్పడిన ఉన్నతాధికార సంఘానికి శ్రీమతి గాంధి అధ్యక్షురాలు కూడాను.)

ఈ సందర్భంలో ప్రధానమంత్రి వసతి భవనంలో జరిగిన చర్చలలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ రామ్‌నివాస్‌మీర్ధా పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా రాజకీయంగాను, పరిపాలనా విషయంగాను కలిగే పరిణామాలను గూర్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారులతో వీరు ముగ్గురు, మూడు సార్లుగా మొత్తం ఆరు గంటలకు పైగా సమాలోచనలు జరిపారు.

సుప్రీంకోర్టు ఈ నెలారంభంలో ఇచ్చిన తీర్పు దుష్ఫ్రభావం, సెక్రెటేరియట్‌లో ఉద్యోగాలను, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇతర ఉన్నతోద్యోగాలను, రాష్ట్ర రాజధాని తెలంగాణాలో ఉన్నకారణంగా తెలంగాణాకు చెందిన ఉద్యోగులకే ప్రత్యేకించవలసి వస్తుంది.

నిజాం నవాబు ఒక ఫర్మానుద్వారా అర్ధశతాబ్దం క్రింద జారీచేసిన ఈ ముల్కీ నిబంధనలు పూర్వపు హైదరాబాదు సంస్థానంలో ప్రభుత్వోద్యోగాల నన్నిటినీ, 15 సంవత్సరాలపాటు ఆ సంస్థానంలో ఉండి, సంస్థానం విడిచివెళే సంకల్పం తమకు లేదని ధ్రువపత్రాలు పొందినవారికే ప్రసరించాయి.

రాజ్యాంగబద్ధమైన చట్టానికి విరుద్ధంగా ఉన్నదో ఈ నిబంధనలకు కూడా అలాంటి ప్రతిపత్తియే ఉన్నదని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చింది.

ఈ తీర్పు రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతం నుంచి వచ్చిన ఉద్యోగుల ప్రతిపత్తి, సీనియారిటీ విషయంలో కొత్తగా అనిశ్చయ స్థితిని సృష్టించింది, రాష్ట్ర రాజధానిని హైదరాబాద్ నుంచి మార్చాలన్న సూచన కూడా వచ్చింది.

సుప్రీంకోర్టు ఈ "చిక్కులను" ఊహించి, ముల్కీ నిబంధనలను సవరించాలో లేక రద్దు చేయాలో ఆలోచించి చర్య తీసుకునే బాధ్యత పార్లమెంటుదే కలదని చెప్పింది.

ముల్కీ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వంలోని నబార్డినేట్ సర్వీసులకే పరిమితం చేస్తూ 1958లో పార్లమెంటు చేసిన ఒక శాసనాన్ని కొట్టి సంవత్సరాల క్రితం సుప్రీంకోర్టు కొట్టివేసింది.

ఈ సమస్యను నేడు ప్రధానమంత్రితో నిలదీసే ముందు, దీనికి సంబంధించిన వివిధ అంశాలను గూర్చి, వీరైన పరిష్కారాలను గూర్చి శ్రీ మిర్ధా వసతి భవనంలో సరంపరగా చర్చలు జరిగాయి.

పార్లమెంటు కొత్తగా ఒక శాసనం తయారుచేయడం ఒకపరిష్కార మార్గం కాగలదని భావించబడింది. కార్యనిర్వహణ శాఖకూడా చర్య తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

పరిపాలనా వ్యవస్థలో ఆంధ్ర తెలంగాణా ఉద్యోగులమధ్య సమానతను కాపాడేందుకు రాష్ట్రప్రభుత్వం, తన వారసత్వ ప్రతిపత్తిని పురస్కరించుకుని నిజాం మాదిరిగా ముల్కీ నిబంధనలనుంచి మినహాయింపులను మంజూరు చేయవచ్చునని కొందరు న్యాయశాస్త్ర నిపుణులు అభిప్రాయపడ్డారు.

ముల్కీలు కానివారిని తన పరిపాలనా యంత్రాంగంలో ప్రధానమంత్రి పదవి వరకు గల అన్ని ఉద్యోగాలలోనూ నియమించేందుకు "మినహాయింపు" లు ఇచ్చే అధికారాన్ని నిజాం నవాబు స్వేచ్ఛగా వినియోగించుకున్నారు.

అయితే తెలంగాణా ప్రజల న్యాయసమ్మతమైన ప్రయోజనాలను కాపాడుతూనే, రాష్ట్ర సమగ్రతను, భారత పౌరసత్వం సమానతను కాపాడేందుకు కేంద్రం చర్య తీసుకోవాలన్నది నిన్న వ్యక్తమైన సమిష్టి అభిప్రాయంగా కనిపించింది.

హాంగ్‌కాంగ్, అక్టోబరు 17 : తన జాతీయ లక్ష్యసాధనకు వియత్నాం ప్రజలు జరిపే పోరాటాన్ని చైనా పూర్తిగా సమర్థించగలదని చైనా ప్రధాని చౌ ఎన్‌లై మొన్నపారిస్ చర్చలలో ఉత్తర వియత్నాం సహచరులతో తాడక్ తెలియ జేశారని పెకింగ్ రేడియో ప్రకటించింది.

ఉత్తర వియత్నాం నగరాలపై ఇటీవల అమెరికా జరిపిన బాంబింగ్ పట్ల చైనా ప్రధాని ఆగ్రహం వెలిబుచ్చారు.

రామచంద్రన్ మద్దతుదార్లచే మద్రాసులో కొత్తపార్టీ ఏర్పాటు

మద్రాసు, అక్టోబరు 17 : పార్టీనుంచి సస్పెండ్‌చేయబడిన డి. ఎం. కె. కోశాధికారి శ్రీ ఎం. జి. రామచంద్రన్ మద్దతుదారులు ఆలందూర్‌లో "అణ్ణాదవిడమున్నేట్రకజగం" అనే పేరుతో ఒక కొత్త పార్టీని ఏర్పాటు చేసుకుకున్నట్లు ఇక్కడకు వార్తలు అందాయి.

ఆలందూర్‌లోని కనీసం ఐదువార్డులలో ఈ కొత్తపార్టీ విభాగాలు ఏర్పాటు అయినట్లు తెలియ వచ్చింది.

ఆలందూర్, సెయింట్‌థామస్‌మవుంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో భాగంగాఉన్నది. గత మధ్యంతర ఎన్నికలలో శ్రీ రామచంద్రన్ ఈ నియోజక వర్గం నుంచే అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

కృష్ణస్వామి సస్పెన్షన్

డి. ఎం. కె. సాధారణ సమితి సభ్యుడు శ్రీ కె.ఎ. కృష్ణస్వామిని(పార్లమెంటుసభ్యుడు) నిన్న పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.

శ్రీ కృష్ణస్వామి తమిళనాడు శాసన సభ సభాపతి శ్రీ కె. ఎ. మదిఅలగన్ సోదరుడు. ఆయన "తెన్పగం"అనే తమిళ దినపత్రిక సంపాదకుడు. శ్రీ రామచంద్రన్ సస్పెన్షన్‌పై చెలరేగిన వివాదంలో శ్రీ కృష్ణస్వామి శ్రీ రామచంద్రన్‌ను బలపరుస్తూ వచ్చారు.

శ్రీ కృష్ణస్వామిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.ఆర్. నెడుంజలియన్ ప్రకటించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నందుకు ఆయనపై ఈ చర్య తీసుకున్నట్లు శ్రీ నెడుంజలియన్ పేర్కొన్నారు.

రాజ్యసభకు ఈ సంవత్సరం జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో శ్రీ కృష్ణస్వామి ఎన్నికయ్యారు.

ప్రకాశం, వేమన విశిష్టత

తపాలాబిళ్లలు విడుదల చేస్తూ బహుగుణ ప్రశంస

హైదరాబాద్, అక్టోబరు 17 : ఆంధ్ర కేసరి శ్రీ ప్రకాశం, వేమన మహాకవి ఉభయుల స్మృతికి గౌరవ సూచకంగా తంతిపపోశాఖ వారు వెలువరించిన ప్రత్యేక స్మారక తపాలా బిళ్ళ తొలివరుస అమ్మకములకు నిన్న కేంద్రకమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రఆర్థిక మంత్రి శ్రీ ఎ. భగవంతరావు యీ తపాలా బిళ్ళలను విడుదల చేసిరి.

ఈ సందర్భంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటం అప్పుడు యీ దేశభాగంలో స్వర్గీయ ప్రకాశం నాయకత్వం వహించిన పద్ధతి ప్రజల గత్వంతో గుర్తుపుంచుకొనగలరని పేర్కొన్నారు. చేపట్టిన లక్ష్యం ఆశయాల కృషి సమగ్రదీక్షతో నిర్వహించిన మహనీయుడు శ్రీ ప్రకాశం అని ఆయనకు తోపోల్లర్పించారు.

సమయం వచ్చినప్పుడు ఆంధ్రరాష్ట్రానికి ఆయన పోరాటం జరిపారుకాని విశాల జాతీయ దృక్పథం ఆయన ఎన్నడూ విడనాడలేదు, అని అన్నారు.

మహాకవి వేమన, ఉన్నత ఆదర్శాలు మూర్తీభవించిన మహామనీషి. సంఘంలో మెరుగైన నూత్నపరిణామం సాధించుటకు ఆయన తన పద్యాల ద్వారా, ప్రబోధించారు. సాంఘిక సమానత్వసాధనకు కృషి చేసిన తత్వవేత్త, మానవ సమతావాది, వేమనకవి అన్నారు.

ఆంధ్రకేసరి ప్రకాశం ప్రజాసామాన్యుల మనిషి. వేమన ప్రజాస్వామిక కవి అని అభివర్ణించారు శ్రీ అనగాని భగవంతరావు. సైమన్‌కమిషన్ వీరగాథ స్వతంత్ర చరిత్రలో సువర్ణ అధ్యాయంగా చిరస్థాయిగా నిలిచే వుంటుంది అని ఆయన అన్నారు.

అధ్యక్షత వహించిన రాష్ట్ర భారీ పిట్టల పెరుదల శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి మాట్లాడుతూ, తన శక్తియుక్తులన్నిటినీ శ్రీ ప్రకాశం దేశానికి ధారపోశారనీ, మంచి పరిపాలనాదక్షుడని అభినుతించారు.

ప్రారంభంలో సమాచార పౌర సంబంధాల శాఖ తాత్కాలిక డైరెక్టర్ శ్రీ అబ్బాస్ స్వాగతం పలికారు.

దక్షిణ కొరియాలో సైనిక శాసనం

సియోల్, అక్టోబరు 17 : దక్షిణ కొరియా రాజ్యాంగంలోని కొన్ని భాగాలను "సస్పెండు చేస్తూ, అధ్యక్షుడు చుంగ్—హీ—పార్క్ నేడు దేశం అంతటా సైనిక శాసనం అమలు జరుగుతుందని ప్రకటించారు.

మంత్రి ప్రభాకరరెడ్డి ప్రకటన

రోడ్డు రవాణా పటిష్టతకు చర్యల సూచనకై నిపుణుల సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17 : అయిదు దక్షిణాది రాష్ట్రాలైన మైసూరు, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లు అంతర్‌రాష్ట్ర ప్రయాణాలకు 200టూరిస్ట్ టాక్సీలకు అనుమతి యివ్వవలసి వున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి ఇక్కడ ప్రకటించారు.

శ్రీ రెడ్డి గతరాత్రి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, మైసూర్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల రవాణా మంత్రుల సమావేశంలో యీ అయిదు రాష్ట్రాల మధ్య తిరగడానికి మరింత అధికంగా టాక్సీలను అనుమతించాలని తాను సూచించానని చెప్పారు.

తమిళనాడు రవాణా మంత్రి శ్రీ రామచంద్రన్ 15 టన్నుల బరువు మోసే వాహనాల ప్రయాణానికి ఇక మీదట అనుమతించడానికి అంగీకరించారని ఆయన తెలిపారు.

రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ కమాలుద్దీన్‌అహ్మద్, రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులతోపాటు తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్‌లలో పర్యటించిన శ్రీ ప్రభాకరరెడ్డి, నవంబర్ రెండవ వారంలో తాను పంజాబ్, హర్యానాలలో పర్యటించి అక్కడ రవాణా సంస్థల నిర్వహణ స్థితిగతులను తెలుసుకొనగలనని చెప్పారు.

తాను హర్యానా, పంజాబ్‌లలో పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డురవాణా సంస్థ మరింత సమర్థంగా నిర్వహించబడేందుకు వీలుగా దానిని పునర్వ్యవస్థీకరించడానికి సూచనలు చేసేందుకు నిపుణుల సంఘాన్ని తాను ఏర్పాటు చేయగలనని మంత్రి తెలిపారు.

తమిళనాడులో 90 శాతం ప్రయివేటు వాహనాలను రోడ్డు రవాణా సంస్థ స్వాధీనం చేసుకున్నదని, ఈ వ్యవస్థ సమర్థంగా పని చేస్తున్నదని ఆయన చెప్పారు. తమిళనాడులో ప్రస్తుత వ్యవస్థ ప్రకారం నాలుగు స్వతంత్ర సంస్థలు కలవని, కాని ప్రభుత్వ కార్యదర్శి పీటన్నింటికి అధ్యక్షుడని, రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు రవాణా కమిషనర్ అని ఆయన తెలిపారు.

తమిళనాడు ప్రభుత్వం మిగతా ప్రయివేటు వాహనాలు కూడా స్వాధీనం చేసుకొనాలని నిర్ణయించినట్టు, రవాణా వ్యవస్థను పూర్తిగా ప్రభుత్వమే నిర్వహించ తలపెట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో తాను జరిపిన చర్చలవల్ల తెలిసిందని ఆయన అన్నారు.

బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ చేత నిర్వహింపబడుతున్న రవాణా సంస్థ దేశంలో కల్లా పెద్దదిగా చెప్పబడుతున్నదని అక్కడ 1600 బస్సులు ఆ సంస్థచే నిర్వహింపబడుతున్నవని మంత్రి చెప్పారు. మహారాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు 6 వేల బస్సులు నడుపుతుందని, 40 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని ఆయన తెలిపారు.

గుజరాత్ క్కూడా నగర, పట్టణ ప్రాంతాలకు విడివిడిగా రెండు సంస్థలు కలవన్నారు.

ఈ మూడు రాష్ట్రాలలో బస్సు రేట్లు దాదాపు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రేట్లతో సమానంగా ఉన్నవని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మిగతా 40 శాతం బస్సురూట్లు జాతీయకరణ చట్ల ప్రభుత్వం ముందు తన దృష్టి కేంద్రీకరిస్తుందని మంత్రి తెలిపారు.

80 లక్షల రూపాయల ఖర్చుతోతలపెట్టిన ప్రయాణీకులకు సౌకర్యాల కల్పన పథకం కింద దూర ప్రాంతాలకు ప్రయాణం చేసే బస్సులలో త్వరలో "స్లీపింగ్‌కోచ్‌లు" ప్రవేశపెట్టడం జరుగుతుందని, ముందు విశాఖపట్నం నుంచి విజయవాడ, విశాఖపట్నం నుంచి తిరుపతి ప్రయాణం చేసే బస్సులలో ముందుగా ఈ సౌకర్యాలు ప్రవేశపెట్టబడతాయని మంత్రి తెలిపారు.

ముల్కీ సమస్య పరిష్కారానికై రాజకీయ పక్షాల సమైక్య కృషి

— శ్రీ రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు17: 1918 నాటి ముల్కీ నిబంధనలను పునరుద్ధరిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందువల్ల కొత్త పరిస్థితి ఉత్పన్నమైనదని సమగ్ర ఆంధ్రప్రదేశ్ పట్ల విశ్వాసం కలవారందరికీ ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సోషలిస్టు పోరం కన్వీనరు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పేద ప్రజలకు ప్రయోజనకరంగా వుండే తీవ్రమైన ఆర్థిక సంస్కరణలు మొదటిసారిగా ఇప్పుడు చేపట్టిన తరుణంలో, మనవుల్లో సమస్యలుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి స్వార్థపర వర్గాలు, అవకాశవాద రాజకీయ శక్తులు ప్రయత్నిస్తున్నవని ఆయన అన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు న్యాయం జరిగే పోలీ వుండేటట్లుగా సమగ్రమైన పరిష్కారాన్ని కనుగొనడానికి కాంగ్రెసు, సి. పి. ఐ, సి. పి. ఎమ్. నాయకులు, తదితర అభ్యుదయకర ప్రజాస్వామ్యశక్తులు కలసి కృషి చేయాలని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

స్వార్థపరవర్గాల ద్వారా పెడత్రోవ పట్టవద్దని ఆంధ్ర, తెలంగాణాలకు చెందిన ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అన్నివర్గాల ప్రయోజనాలకు భద్రత చేకూరే పరిష్కారాన్ని కనుగొనడంలో ప్రభుత్వానికి తోడ్పడాలని కూడా ఆయన కోరారు.

శాసనసభ్యుల కొత్త వసతి భవనాలలో అగ్నిప్రమాదం

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17 : శాసన సభ్యుల కొత్త వసతి భవనంలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. వి. ఆంజనేయ శర్మ భవనంలో నేటి మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో తీవ్రమైన నష్టం జరిగింది. విద్యుత్ ప్రసారలోపంవల్ల జరిగిన ఈ ప్రమాదంలో సంభవించిన నష్టం దాదాపు రు. 3500 ల మేరకు ఉంటుందని అగ్నిమాపక దళ అధికారి ఒకరు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియజేశారు.

ఈ భవనంలో శ్రీ ఆంజనేయ శర్మ మిత్రుడు ఒకరు నివసిస్తూన్నారని కాలుతున్న సిగరెట్ పొరపాటున ఆర్పకుండా లోపల వదలి వేసి భవనానికి తాళం వేసుకుని వెళ్లిపోయినప్పుడు ఈ ప్రమాదం జరిగి ఉండాలని అనుకుంటున్నామని కొత్త వసతి భవనాలు నిర్వహణ కార్యాలయ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఈ ప్రమాదంవల్ల భవనం ప్రధాన ద్వారం లోపల ఉన్న మంచాలు బల్లలు మొదలయినవి తగులబడినా యిన్నారు.

అగ్ని మాపకదళం డివిజనల్ ఆఫీసరు శ్రీ అహమ్మద్ ఇరియాన్ పర్యవేక్షణలో అసిస్టెంట్ డివిజనల్ ఆఫీసరు శ్రీ మహమ్మద్ సుఫాన్ తమ సిబ్బందితో ప్రమాద స్థలానికి హుటాహుటిని వెళ్లి మంటలను ఆర్పివేశారు.

—:o:—

లండన్, అక్టోబరు 17 : మన దేశంలో భారీ విద్యుత్ యంత్రాలను నిర్మించడానికి విడిభాగాలు, ఇతర ముడిసరుకులను బ్రిటన్ దిగుమతి చేస్తుంది.

వీటిని కొనుగోలు చేసుకునేందుకు బ్రిటన్ భారత్‌కు 623 లక్షల రూపాయలు ఋణం మంజూరు చేస్తుంది.

విజయవాడ-వాల్తేర్ మధ్య మైక్రోవేవ్ టెలికమ్యూనికేషన్ ఏర్పాట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 17 : విజయవాడ—కాజీపేట—సికింద్రాబాద్ కాజీపేట—బల్‌హార్షా, విజయవాడ—వాల్తేర్, సికింద్రాబాద్—వాడి—సోలాపూర్, సోలాపూర్—పూనె సెక్షన్లకు వైర్లెస్ టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పించే పథకాన్ని కేంద్రప్రభుత్వం మంజూరు చేసింది.

రెండు నెలల క్రితం విజయవాడ — మద్రాసు, గుంతకల్—హుబ్లి సెక్షన్లలో వైర్లెస్ టెలికమ్యూనికేషన్ పథకం అమలు జరిపారు.

పటిష్టమైన సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ వ్యవస్థపై రైళ్ల రాకపోకలు సమర్థంగా, భద్రంగా నిర్వహింపబడడం ఆధారపడిఉంటుందని అధికార ప్రతినిధి ఒకరు ఇక్కడ చెప్పారు.

భద్రతకు సంబంధించి ఆధునికమైన సిగ్నలింగ్ ఏర్పాట్లను గూడూరు నుంచి—బల్‌హార్షా, విజయవాడ—వాల్తేరు, సికింద్రాబాద్—వాడి—సుమ్మాడ్, సికింద్రాబాద్—కాజీపేట, సికింద్రాబాద్ — మహబూబ్‌నగర్ సెక్షన్ల మధ్య కల్పించినట్టు ఆయన చెప్పారు. రానున్న రెండేళ్లలో ఇతర మార్గాలకు కూడా వీటిని విస్తరించడం జరుగుతుందన్నారు.

రైల్వే రక్షణ దళం నిర్వహించిన ప్రత్యేక ఉద్యమంలో రైల్వే అన్యులను దొంగతనం చేసే 842మందిని అరెస్టుచేసి 1,15,334 రూపాయలను స్వాధీనం చేసుకొనడం జరిగిందని ఆయన చెప్పారు.

ఈ దొంగతనాలతో సంబంధంకల ఉద్యోగులను సర్వీసు నుంచి తొలగించడం జరిగిందన్నారు.

వాగన్లు కొరతను గురించి ఆ ప్రతినిధి ప్రస్తావిస్తూ బంగ్లాదేశ్ సంక్షోభ సమయంలో దక్షిణ మధ్య రైల్వే 27 వేల వాగన్లు పంపిందని, వీటిలో 15 వేల వాగన్లు ఇంకా తిరిగి రావలసి వున్నవని అన్నారు. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని, త్వరలో ఈ వాగన్లు అందగలవని ఆయన అన్నారు.

విజయవాడ—బొంబాయి మధ్య సరాసరి నడిచే రైలును వేయాలన్న కోర్కెను దక్షిణ మధ్యరైల్వే పరిశీలిస్తున్నదని, కాని డోర్నకల్ నుంచి కాజీపేటవరకు రెండవరైలుమార్గం నిర్మాణం పూర్తి అయితేనే కాని, దీనిని అమలు జరపడం సాధ్యంకాదని ఆయన అన్నారు. అధిక మార్గాలలోను జంటరైలు మార్గాల నిర్మాణం 13 మాసాలలో పూర్తి కాగలదని ఆయన ప్రకటించారు.

ముల్కీ వ్యతిరేకోద్యమం :

ఆంధ్రలో నవంబరు 1న ఎన్.జి.ఓ.ల ప్రదర్శనలు

— రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17: ఆంధ్రప్రదేశ్ అవతరించిన నవంబరు ఒకటవ తేదీన ఆంధ్రప్రాంతంలోని ఎన్. జి. ఓ. లు 'హక్కుల రక్షణ దినం' జరుపుతారు. ఈ రక్షణదినం నాడు పెద్ద ఎత్తున ప్రదర్శనలు, వూరేగింపులు జరుపబడతాయి.

గత శని, ఆదివారాలలో గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘ కార్యవర్గం పై విధంగా నిర్ణయం తీసుకున్నది.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావు నేడొక పత్రికా ప్రకటన జారీ చేశారు.

తమస్వరాష్ట్రంలోను, ముఖ్యంగారాష్ట్ర రాజధానిలోను ఆంధ్ర ప్రజలు 'ద్వితీయశ్రేణి పౌరులు'గా చూడబడుతున్నందుకు నిరసనను నిస్పృహను, విచారాన్ని బహిస్కరం చేయడానికి ఈ కార్యక్రమం ఉద్దేశింపబడిందని ఆయన తెలిపారు.

ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి ప్రజా ప్రతినిధుల మద్దతు, సహకారాలను పొందడానికి, ఆంధ్ర ప్రయోజనాలను మరింతగా తాకట్టు పెట్టకుండా నిరోధించేందుకు ఉద్యమాన్ని ప్రారంభించడానికి శ్రీ రామకృష్ణారావు అధ్యక్షుడుగాను, శ్రీ ఎస్. రాజగోపాల్ కన్వీనరుగాను గల తొమ్మిదిమంది సభ్యులతో కార్యాచరణ సంఘం ఏర్పాటు చేయబడింది.

ఈ ఉద్యమంలో పాల్గొనవలసిందిగాను, ముల్కీ నిబంధనలను వెంటనే రద్దు చేయాలని కోరవలసిందిగాను ఆంధ్ర ప్రాంతంలోని యువకులకు, విద్యార్థులకు, స్వచ్ఛందసంస్థలకు అందరికీ శాసన సభ్యులకు, ఇతర ప్రముఖులకు శ్రీ రామకృష్ణారావు తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆయన తన ప్రకటనలో ఇలా తెలియజేశారు:

"ముల్కీ నిబంధనవల్ల రాష్ట్రంలోని అధిక సంఖ్యాక ప్రజలకు కలిగే నష్టాన్ని తక్కువ చేసి చూపడానికి బాహాటంగానే ప్రయత్నాలు జరుగుతున్నట్లు కార్యవర్గం అభిప్రాయపడింది. ముల్కీ నిబంధనల సమస్య ఉద్యోగులకు మాత్రమే సంబంధించినదని ప్రజలను పెడత్రోవ పట్టించడానికి ప్రభుత్వము, దాని అంతేవాసులు ప

కెమియోపతి వైద్య విధానము పై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ జరుపబడును.
ప్రాస్పెక్టస్ కొరకు మాకు వ్రాయండి.
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెమియోపతీస్,
27—1—24, ఏలూరు రోడ్,
గవర్నరుపేట, విజయవాడ—2.

బహిరంగ ప్రకటన

కైకాల సత్యనారాయణ అనే నేను (s/o. కైకాల లక్ష్మీనారాయణ, నివాసము : నెం. 5 పాయస్ రోడ్ న్యూలేఅవుట్, మద్రాసు—18, పార్టనర్ : శ్రీ రామకృష్ణా టింబర్ డిపో, గుడివాడ) ప్రజలకు యిందు మూలముగా తెలియజేయడ మేమనగా పై పేర్కొన్న భాగస్వామ్య సంస్థ నుండి తేది 1—10—1972 నుండి తేది 12—10—1972 తేదీతో గల రిటైర్ మెంటు డీడుద్వారా అన్ని సంధబంధములునేను వదులుకున్నాను. సదరు సంస్థకు సంబంధించిన అప్పుదార్లకు, ప్రజలకు, వాణిజ్య వర్గాలకు తెలియవర్చడమేమనగా సదరు కంపెనీకి సంబంధించి 1—10—1972 నుంచి చేయు బుణాలకు గాని, నష్టములకుగాని లేక30—9—72 తేది వరకు గల బుణాలకుగాని నేను ఎట్టి బాధ్యుడను గాను. నేను 1—10—1972 నుండి సదరు ఫరం నుండి నా భాగస్వామ్యాన్ని రద్దు పర్చుకున్నానని, సంస్థ విషయాలలో ఆసక్తి కలిగి యుండటం లేదని కూడా తెలియ పర్చుకున్నాను. నేను భాగస్వామినని భావిస్తూ కంపెనీతో ఎవరైనా ఎట్టి వ్యవహారము నడిపినను అది వారి స్వంత బాధ్యతపై నేయని గ్రహించగలరు.

(సం.) కె. సత్యనారాయణ.

బహిరంగ ప్రకటన

కైకాల సత్యనారాయణ, అనే నేను (s/o. కైకాల లక్ష్మీనారాయణ, నివాసము : నెం. 5 పాయస్ రోడ్, న్యూలేఅవుట్, మద్రాసు—18, పార్టనర్ : శ్రీ విజయలక్ష్మీ టింబర్ ట్రేడింగ్ కార్పొరేషన్, వరంగల్, ఆంధ్రప్రదేశ్) ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయడ మేమనగా పై పేర్కొన్న భాగస్వామ్యసంస్థ నుండి తేది1—10—1972 నుండి తేది 12—10—72 తేదితో గల రిటైర్మెంటుడీడుద్వారా అన్ని సంబంధములు నేను వదులుకున్నాను. సదరుసంస్థకు సంబంధించిన అప్పుదార్లకు, ప్రజలకు, వాణిజ్య వర్గాలకు తెలియవర్చడ మేమనగా సదరు కంపెనీకి సంబంధించి 1—10—72 నుండి చేయు బుణాలకు గాని నష్టమునకు గాని లేక 30—9—72 తేది వరకు గల బుణాలకుగాని నేను ఎట్టి బాధ్యుడను గాను. నేను 1—10—1972నుండి సదరు ఫారంనుండి నా భాగస్వామ్యాన్ని రద్దు పర్చుకున్నానని, సంస్థ విషయములో ఆసక్తి కలిగియుండడం లేదని కూడా తెలియపర్చుతున్నాను. నేను భాగస్వామినని భావిస్తూ, కంపెనీతో ఎవరైనా ఎట్టి వ్యవహారము నడిపినను అది వారి స్వంత బాధ్యతపై నేయని గ్రహించగలరు.

(సం.) కె. సత్యనారాయణ.

దీపావళి ప్రారంభ సందర్భ పత్రికలు వస్తోంది
ఇది ఎరుగని కమ్మని కథలు, కబుర్లు, వింతలు, విశేషాలు, ఇంకా మరెన్నో సరికొత్త అలరణలతో పిల్లలి కవించి నవించడానికి ఆంధ్ర పాఠకులకు పరిచితులైన
బి.వి.శేషాంధ్రరావుగారి సంపాదకత్వాన
గురుకులం
పిల్లల కథల మాసపత్రిక
మీ పూరి ఏజంటును అడగండి. లేదా వెంటనే చందాదారులుగా చేరండి.
వార్షిక చందా 0 50. సాలుచందా రు.550
ఏజన్సీ, తదితర వివరాలకు వ్రాయండి.
3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు—1

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
వేలము పాటకు

లంకపల్లి రేంజినకు సంబంధించిన బట్టు బడిన కలప వేలములో అమ్మబడును. 20—10—1972 తేదీన ఉదయం 11 గంటలమంచి యాతకుకుంట ఫారెస్టు రెస్టు హౌజులో ఆవరణలో బహిరంగముగా వేలము చేయబడును.

వివరములు తెలుసుకొన గోరువారు ఖమ్మం డివిజను కార్యాలయమందు అడిగి తెలుసు కొనవచ్చును.

పి. చంద్రశేఖర్ రావు,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, ఖమ్మం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇండస్ట్రీస్/గేదెడ్ మిల్క్ పాలెట్ మిల్కు పౌడర్ ఫ్యాక్టరీ, విజయవాడ.
టెండరు నోటీసు

మిల్కు పౌడర్ ఫ్యాక్టరీ యందు ఉపయోగపడు నిమిత్తము "వొయిల్ యిండస్ట్రియల్ కిస్టల్ సోల్టు" సరఫరా చేయుటకు సీలు చేసిన టెండర్లు తేది 26—10—72 సాయంత్రం 3 గంటల వరకు కోరబడుచున్నది. మిల్కు పౌడర్ ఫ్యాక్టరీ వద్ద డెలివరీ యిచ్చుటకు వీలు. టెండరుతోపాటు ఎర్నెస్టు మనీ డిపాజిట్టు క్రింద రు. 400/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జతపర్చవలెను మరియు ఒక కీలో క్రిస్టల్ సోల్టు సాంపిల్ పంపవలెను. యే కారణములను తెలుపకే టెండరును నిరాకరించుటకు లేక అంగీకరించుటకు పాక్కును క్రింది సంతకము దారు రిజర్వు చేసికొనియున్నారు.

(సం) ఎన్. వి. సుబ్రహ్మణ్యం,
మేనేజింగ్ డైరెక్టరు.

వేదరాజు రేసులు

మంగళవారం రేసుల ఫలితాలు

(అశ్వమేధ)

హైదరాబాద్, అక్టోబరు 17: ఇక్కడ మలక్‌పేటలో నేడు జరిగిన గుర్రపు పందెముల ఫలితాలు ఇవి.

1. మిల్‌రన్ ప్లేటుకు జరిగిన 1400 మీటర్ల పందెంలో ది జోకర్ అనే గుర్రం ప్రథమస్థానంలో వచ్చింది.

ప్రథమ స్థానం: ది. జోకర్ బరువు 57.5 కి. గ్రా. ఆశ్వికుడు ధారివాల్. ది జోకర్ స్వంత దారుడు శ్రీ కె. ఎస్. అయ్యర్, శ్రీ కె. ఎస్. రామచంద్రన్. ఈ గుర్రానికి శ్రీ మంగళోర్కర్ తర్ఫీదు యిచ్చారు.

ద్వితీయస్థానం: ఫర్జ్— బరువు 52 కి. గ్రా— ఆశ్వికుడు— బర్క్.

తృతీయస్థానం: శివశంకర్ .బరువు 50 కి. గ్రా. ఆశ్వికుడు ఎస్. అహ్మద్.

చతుర్థ స్థానం: స్మోకి— బరువు 50 కి. గ్రా. ఆశ్వికుడు— లాల్.

ఈ పందెంలో ఏడు గుర్రాలు పరుగెత్తాయి. పందెం ఒక నిముషం 32 2 5 సెకనులలో పూర్తి అయింది. చెల్లించిన టోట్ రు. 77 స్థానాలను బట్టి రు. 5.50, రు. 5. రు. 5.50.

పోర్ కాస్టు: రు. 64.

క్వెనిల్లా: రు. 16.

2. రాబర్టో ప్లేటుకు జరిగిన 1400 మీటర్ల పందెంలో పినోచియో ప్రధానస్థానాన్ని గెలుచుకున్నది.

ప్రథమ స్థానం: పినోచియో— బరువు 51.5 కి. గ్రా. ఆశ్వికుడు ఆసద్. పినోచియో స్వంతదారు శ్రీ పీర్జాఖాదిర్‌ఆలీబేగ్. ఈ అశ్వానికి శ్రీ అమానొల్లా తర్ఫీదు యిచ్చారు.

ద్వితీయ స్థానం: ఫాక్యుట్లాట్—బరువు 50 కి. గ్రా. ఆశ్వికుడు బి. రాజు.

తృతీయస్థానం: డైవ్ బాంబర్— బరువు 48 కి. గ్రా. ఆశ్వికుడు హెూవెల్.

చతుర్థ స్థానం: హార్మనీ— బరువు 60 కి. గ్రా. ఆశ్వికుడు ఎస్. అహ్మద్.

ఈ పందెంలో తొమ్మిది గుర్రాలు పాల్గొన్నాయి. పందెం పూర్తి కావడానికి ఒక నిముషం 35.1.5 సెకన్లు పట్టింది. చెల్లించినటోట్ రు. 21. స్థానాలను బట్టి రు. 6.50, రు.7 రు. 8.

పోర్‌కాస్టు రు. 43.

క్వెనిల్లా రు. 21.

3. బ్రిగేడియర్ గెరార్డ్ స్టేట్‌కు జరిగిన 1400 మీటర్ల పందెంలో క్వీన్ ఆఫ్‌తమిళనాడు ప్రథమ స్థానం గెలుచుకుంది.

ప్రథమ స్థానం: క్వీన్ ఆఫ్ తమిళనాడు. బరువు 55 కి. గ్రా. ఆశ్వికుడు ఆసద్. క్వీన్ ఆఫ్ తమిళనాడు స్వంతదారులు శ్రీ, శ్రీమతి ఎస్. ఆర్. వెట్టి. ఈ గుర్రానికి శ్రీ అమాల్లా తర్ఫీదు యిచ్చారు.

ద్వితీయ స్థానం గ్లాస్కో జెట్, బరువు 55.5 కి. గ్రా. ఆశ్వికుడు పి. ఎ. వుడ్.

తృతీయ స్థానం: సాలిడ్ స్టీల్— బరువు 60 కి. గ్రా. ఆశ్వికుడు చున్నీ లాల్.

చతుర్థ స్థానం— పారమవుంట్. బరువు 54.5 కి. గ్రా. ఆశ్వికుడు మనస్‌సేక్సా.

ఈ పందెంలో ఏడు గుర్రాలు పాల్గొన్నాయి. పందెం పూర్తి కావడానికి ఒక నిముషం31 సెకండ్ల కాలం పట్టింది.

చెల్లించిన టోట్ రు. 15. స్థానాలను బట్టి రు. 6, రు. 11.50, రు .9.50

పోర్‌కాస్టు రు. 41.

క్వెనిల్లా: రు. 22.

(4) చారిటీ గోల్డ్‌కప్—ది 1 క్లాస్—ఎ 1000 మీటర్ల పందెంలో ఎనన్ సినొరిటా ప్రథమస్థానం గెలుచుకున్నది.

ప్రథమస్థానం—ఎనన్ సినొరిటా బరువు 56 కి. గ్రా. ఆశ్వికుడు—కీసీ.

ద్వితీయస్థానం—అలామెనా—బరువు 60 కె. జి. ఆశ్వికుడు—రెడ్డి.

తృతీయస్థానం—మూన్‌రాక్ బరువు 45.5 కి. గ్రా. ఆశ్వికుడు—హోవెల్.

చతుర్థస్థానం—రాయల్ ఫ్లష్—బరువు51.5 కి. గ్రా. ఆశ్వి. —లాల్.

ఈ పందెంలో మొత్తం ఎనిమిది గుర్రాలు పాల్గొన్నాయి.

చెల్లించిన టోట్ రు. 7.50, స్థానికులను బట్టి రు. 5.00, 5.00, 5.50. పోర్ కాస్ట్—రు. 16, క్వినీలా రు. 11.00.

(5) చారిటీస్ గోల్డ్ కప్—డి—2 క్లాస్—ఎ. 1000 మీటర్ల పందెంలో స్వీట్ 1. అనే గుర్రం ప్రథమస్థానం గెలుచుకొన్నది.

ప్రథమస్థానం—స్వీట్—1 బరువు 57.5 కి. గ్రా. ఆశ్వికుడు—భరీవాల్.

తృతీయస్థానం—స్టీల్‌బ్లూ—బరువు 57 కి. గ్రా. ఆశ్వికుడు—అసాద్.

తృతీయస్థానం—డ్రీమ్ మర్చెంట్—బరువు 59 కి. గ్రా. ఆశ్వికుడు— లాల్, చతుర్థస్థానం—రాయల్ హెవన్—బరువు—57 కి. గ్రా. ఆశ్వికుడు—డీసీ.

ఈ పందెంలో మొత్తం 8 గుర్రాలు పాల్గొన్నాయి. పందెం 1 నిముషం 4/5 సెకండులలో పూర్తి అయింది.

చెల్లించిన టోట్— రు. 63,

స్థానాలను బట్టి చెల్లించినది రు. 11.50 రు. 10.50, రు. 18, 50

పోర్‌కాస్ట్— రు. 303, క్విన్నిల్లా రు. 117.

6, జిన్నిప్లేట్— క్లాస్—బి, 1600 మీటర్ల పందెంలో రామ్‌తిలక్ అనే గుర్రం ప్రథమ స్థానంలో వచ్చింది.

ప్రథమ స్థానం: రామ్‌తిలక్, బరువు 56 కి. గ్రా. ఆశ్వికుడు— డీసీ. ద్వితీయ స్థానం—రాన్‌డమ్‌ఫాట్— బరువు 59.5 కి. గ్రా.— ఆశ్వికుడు.— అసాద్. తృతీయస్థానం—స్వాన్ లేక్— బరువు 58.5 కి. గ్రా. ఆశ్వికుడు మహమ్మద్‌ఖాన్. చతుర్థస్థానం— ఇంటర్ లకిన్— బరువు 66 కి. గ్రా. ఆశ్వికుడు— హెూవెల్.

ఈ పందెంలో మొత్తం 14 గుర్రాలు పాల్గొన్నాయి. పందెం ఒక నిముషం 50 1/5 సెకండ్లలో పూర్తి అయింది.

చెల్లించిన టోట్ రు. 14.50, పా నాలను బట్టి చెల్లించినది రు. 8.00, రు.8.00, రు. 14.00, పోర్‌కాస్టు రు. 14.00, క్విన్నిల్లా రు. 30.00.

7. బుచెర్‌స్టేట్— క్లాస్ 4— 1200 మీటర్ల రేస్‌లో నోవర్రీ అనే గుర్రం ప్రథమ స్థానం గెలుచుకున్నది. ప్రథమ స్థానం— నోవర్రీ— బరువు 54.5 కి. గ్రా. ఆశ్వికుడు దేవ్‌దాస్. ద్వితీయ స్థానం— హాల్‌మార్క్— బరువు 59. కి. గ్రా. ఆశ్వికుడు —లాకీ తృతీయ స్థానం— లూజ—ఫ్రిహ, బరువు 51 కి. గ్రా. ఆశ్వికుడు— రెడ్డి. చతుర్థ స్థానం— హిప్ నాటిక్ — బరువు 51 కి.గ్రా. ఆశ్వికుడు —గాలి.

ఈ పందెంలో మొత్తం 10 గుర్రాలు పాల్గొన్నాయి.పందెం 1 నిముషం 19 3/5 సెకండ్లలో పూర్తి అయింది.

చెల్లించిన టోట్— రు. 13.00. స్థానాలను బట్టి చెల్లించినది రు. 7.00, రు. 13.00, రు. 13.00.

పోర్‌కాస్ట్— రు. 63.

క్వినిల్లా రు. 14.00

జాక్ పూల్

రు. 542 వంతున 416 టిక్కెట్లు చెల్లించబడింది.

టిబుల్ పూల్— రు. 41 వంతున 1899 టిక్కెట్లకు చెల్లిం బడింది.తాన— రు. 881 వంతున 32 టిక్కెట్లకు చెల్లిం బడింది.

ఆంధ్ర ఎన్. జి. వో. ల ప్రదర్శనలు

(1 వ పేజీ తరువాయి)

12 సంవత్సరాలవరకు కొనసాగినవన్నమాట ఆ తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీసు కమిషన్‌కు గల రిక్రూట్‌మెంట్ అధికారులను కలెక్టర్లను అప్పగించడం ద్వారా ఈ రక్షణను శాశ్వతం చేశారు.

ఈ రక్షణలు సరిగా అమలు జరగలేదన్న అసత్య ప్రచారం చేస్తున్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో 88164 మంది స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వగా, 3589 మంది మాత్రమే ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చారని వాంచూ కమిటీయే తన నివేదికలో వెల్లడించింది.

రాష్ట్రంలోని మెజారిటీ ప్రజలకు తమ స్వంత రాజధాని నగరంలో సయితం ఉద్యోగావకాశాలు బంద్ చేయబడగా సమగ్ర రాష్ట్రంలో ముల్కీ నిబంధనల అమలు సాధ్యమని పెద్ద మనుషుల ఒప్పందం మీద సంతకం చేసిన వారు ఎన్నటికీ భావించలేరు.

రాష్ట్ర నిర్మాణానికి గల ప్రాతిపదికే ఇప్పుడు మారిపోయినందున ఆంధ్ర ప్రాంతంలో ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి ఇదే సమయమని కార్యవర గం భావించింది.

ఆంధ్ర యూనివర్సిటీలో :

మానవజనన శాస్త్ర విభాగం

విశాఖపట్టణం, అక్టోబరు 17 : ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు మానవ జననశాస్త్రం ఆదిమానవ శాస్త్రం (హ్యూమన్ జెనిటిక్స్ ఫిజికల్ అంథ్రోపాలజీ)లో ప్రత్యేక శాఖను ఈ ఏడాది నెలకొల్పారు. దేశం మొత్తం మీద ప్రథమంగా ఈ శాఖ ఇక్కడ నెలకొల్ప బడింది.

ఈ విభాగంలో ఎం. ఎస్. సి. కోర్సు ఉంటుంది. మానవ జననాలను గురించి పరిశోధన జరుగుతుంది. వ్యాధులకు సంబంధించిన నిర్ణీతమైన, సరైన పరిశీలనలకుసహాయకారి అవుతుంది. మందులకు సంబంధించిన పరిశోధనలలో ఇదొకరకమైన శారీరక పరిశోధనాగారంగా వినియోగ పడుతుందని విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు శ్రీ ఎం. గోపాల కృష్ణారెడ్డి వివరించారు.

గత ఏడాది మార్చి నెలలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మానవ జననాలకు సంబంధించిన ఒక అంతర్జాతీయ విద్వదోస్థిట జరిగింది. దాని ఫలితంగా ఈ విద్యా విభాగాన్ని ఇక్కడ ఏర్పాటు చేయాలన్న సంకల్పం కలిగినట్టుగా కూడా ఆయన వివరించారు.

ఈ ప్రతిపాదనకు విశ్వవిద్యాలయ విరాళాల సంఘంవారు ఆమోదించి, పశ్చిమ జర్మనీ విశ్వవిద్యాలయాల నుంచి పరిశోధనకు సంబంధించిన సహకారాన్ని పరికరాలు సమకూర్చడానికి తగిన సహాయాన్ని అందజేయడానికి కూడా వాగ్దానం చేసినట్టు శ్రీ గోపాలకృష్ణారెడ్డి తెలియ జేశారు.

ఢిల్లీలో అమెరికా కార్యాలయం ముందు ప్రదర్శన

న్యూఢిల్లీ, అక్టోబరు 17 : ఇక్కడ అమెరికా సమాచారశాఖ కార్యాలయం ముందు ఢిల్లీ కమ్యూనిస్టు పార్టీకి చెందిన 500 మంది స్వచ్ఛంద సేవకుల నిరసన ప్రదర్శనలు జరిపారు. హనోయ్‌లో అమెరికా జరిపిన విమాన దాడులలో భారత దౌత్య కార్యాలయం, తదితర విదేశీ కార్యాలయాలు దెబ్బతిన్నాయి.

సమాచార శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.వియత్నాం ప్రజల వీరోచిత పోరాటాన్ని సమర్థిస్తూ అమెరికా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారత్ ఉన్నందుకు ఈ చర్య తీసుకున్నట్టుగా పేర్కొన్నారు.

వియత్నాంపై అమెరికా బాంబుల వర్షాన్ని నిలుపుదల చేయాలని కోరారు.

క్షుద్బాధా నివారణకు సమైక్య కృషి : రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ, అక్టోబరు 17 : ప్రపంచం అన్ని భాగాలలోను ఆకలిబాధ, పుష్టి లేమి, నివారించటం జరుగుతుందని సమితి ఆహార వ్యవసాయ సంస్థ ప్రకటనను నెరవేర్చేటట్లు చేయటానికి అంతర్జాతీయ వర్గాలన్నీ సమైక్యంగా, బృహత్తరమైన కృషి చేయాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఉద్బోధించారు.

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ఆశియా దూరప్రాచ్య ప్రాంతీయ 11వ మహా సభను రాష్ట్రపతి ప్రారంభిస్తూ వర్తమాన దేశాలలో ఆర్థిక ప్రగతిరేటును గురించి ఆలోచన చేయగల వ్యక్తులెవరూ కలవరపాటు చెందకుండా వుండలేరు అన్నారు.

చంద్రునిపై మానవుడు అడుగిడ గల్గిన మాట వాస్తవమేనని, అయితే అనేక మంది మానవులు ఆజన్మాంతం ఆకలిబాధతో అలమటిస్తున్నారని, ఆయన అన్నారు. జీవన పరిస్థితులలో యీ తేడా తమ పరిసరాలకు దూరంగా వుంటున్న కొందరికి ఏమీ సంబంధంలేని మారుమూల విషయం కావచ్చు, కాని ప్రపంచంలో యీ ప్రాంతంలో వుండేమానవులిని అతికటువైన సత్యాలు. అట్టి సమస్యలను ఎదుర్కొని పరిష్కరించవలసివున్నది.

11 రోజులపాటు జరిగే యీ సమావేశానికి భారత్‌తో సహా 19 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. ముందు అనుకొన్న ప్రకారం యిందులో పాల్గొన వలసిన పాకిస్తాన్, తన ప్రతినిధిని ఎవరినీ పంపలేదు.

సమితి ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్, శ్రీ ఎ. హెచ్. బోయెర్మా అధ్యక్షత వహిస్తున్నారు.

సమితి ఆహార వ్యవసాయ సంస్థ ఏలక్ష్యాల సాధనకు స్థాపించబడిందో, అవే లక్ష్యాల సాధనకు భారత్ కూడా తీవ్రక్షిషితో నిమగ్నం అయివుందని, తమ స్వాగతోపన్యాసంలో, కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్ చెప్పారు.

1947 నుంచీ స్వాతంత్ర్యానికి, భారత్‌లో పారిశ్రామిక ఉత్పత్తి మూడు రెట్లు పెరిగిందనీ జాతీయ ఆదాయం రెండింతలు అయిందనీ శ్రీ అహ్మద్ చెప్పారు.

అయినా జనాభా పెరుగుదలవలన ప్రయత్నం కృషి తగ్గించే అవకాశం లేదన్నారు.

ఆసియా దూరప్రాచ్య ప్రాంతాలలో పైరు నష్టపోవడం కొన్ని ప్రాంతాలో సంభవించినా హెక్టారుకు దిగుబడి చాల ప్రాంతాల్లో పెరుగుకి పోవటకు కారణాలను యీ 11 రోజుల సమావేశంలో చర్చిస్తారు.

తెగుళ్ళ నివారణ పశువులకు వచ్చే వ్యాధుల గురించి కూడా చర్చిస్తారు.

పెట్రోలియం ఎడ్యుకేషన్

అగ్రికల్చర్ అండ్ డ్రాయింగు ఇన్‌స్ట్రక్టర్సుగను పీల్డ్‌మెన్, పీల్డ్ అసిస్టెంట్స్‌గను 4 నెలల శిక్షణ పొందటకై 8వ క్లాసు పాసు, ఎస్ ఎస్. ఎల్. సి., పి. యు. సి., మెట్రిక్, ఇంటర్‌మీడియట్ పాసు లేక పెయిల్ అయిన విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హాస్టల్ వసతి మెరిట్‌స్కాలర్‌షిప్పు కలవు. ఆంధ్రా గవర్నమెంటు జరుపు పైకోర్సులు పాసయినవారు నెలకు రు. 200 నుండి 300 వరకు జీతముపై ఉద్యోగములు గ్యారంటీగలభించును. శుశ్రూషలకు పోస్టల్ ట్యూషన్ కూడ కలదు. ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య కేంద్రములలోను పరీక్షలు వ్రాయవచ్చును. పూర్తి వివరములు అప్లికేషన్ కావలసినవారు రు1—50ఎమ్.ఒ.చేసి పొందవలెను.

ప్రిన్సిపాల్,
శ్రీ శ్రీనివాస పెట్రోలియం ఇన్‌స్టిట్యూట్ (రిజిస్టర్డు) దిగువమర్రివారివీధి, కాకినాడ—1

వైద్యము

ఉబ్బసమునకు—ఉదయగిరి కొండమూలిక తే 22—10—72ది కొమురవెల్లి పూర్ణిమకు సేవించిన దగ్గు ఆయాసము, ఇన్ఫ్లూయెంజా పూర్తిగ నిర్మూలించును. యిచ్చు సెంటర్లు. తే. 19ది ఒంగోలు—హోటల్ అభిలాష్, తే 20 ది గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్ తే 21 ది ఏలూరు—వసంతమహల్ లాడ్జి తే 22 ది విజయవాడ—2, బృందావన్ విలాస్ తే 23 ది నెల్లూరు—పాలిటీది W6/363 డా.ఎ.నరసింహారావు S.T. పేట,నెల్లూరు—2.

సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్
టెండరు నోటీసు

కడప (ఆం.ప్ర) వద్దగల సెంట్రల్ వేర్ హౌస్ వద్ద వివిధ డిపాజిటర్ల యొక్క ఆహార ధాన్యములు, ఎరువులు వగైరాస్టాకుల హాండ్లింగ్, రవాణా పనులకు రెండు సంవత్సరములు కాంట్రాక్టరుగా నియమించుటకు సీలుచేసిన పర్సంటేజి—రేటు టెండర్లను సెంట్రల్ వేర్‌హౌస్‌సింగ్ కార్పొరేషన్ (భారత ప్రభుత్వ సంస్థ) కోరుచున్నది. టెండరు ఫారములను రు. 10 (పది రూపాయలు) వంతున నగదుగా చెల్లించి (తిరిగి యివ్వబడదు.) యితర వివరములతోపాటు ఆఫీసర్ యిన్‌ఛార్జి, సెంట్రల్ వేర్‌హౌస్ కడప వారి నుండి పొందవచ్చును. టెండరు ఫారములనమ్మకము 21—10—1972న ప్రారంభమైన 3—11—1972 తేదితో ముగియును. టెండర్లను సీలుచేసిన కవర్లయందుంచి కవరుమీద పనిపేరును స్పష్టంగా వ్రాసి, దానిని ఆఫీసర్ యిన్‌ఛార్జి, సెంట్రల్ వేర్‌హౌస్ కడపవారికి 6—11—1972తేది మ : 3 గం. లోపు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు అదే రోజు మ: 3.30 గంటలకు వారి ఆఫీసులో హాజరైన టెండర్ల సమక్షమున తెరువబడును.

రీజినల్ డైరెక్టర్.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05 మ 12.30 సా. 7.05
ఆంగ్లంలో వార్తలు : ఉ 7.02 8.10, 9 02 మ. 2 00 సా. 6 00 రా. 9 00

గురువారం, అక్టోబరు 19

హైదరాబాద్—ఎ

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 పాడి—పంట 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పరిచయం 7.45 లలితసంగీతం

మ:—12.05 గానసుధ 12.20 హిందీ పాటలు 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 వీణ

సా:—5.55 సుభసంకీర్తన 6.30 గ్రామ లక్ష్మి 6.55 సేద్యసమాచారం 7.15 ఇల్లాలి వాకిలి 7.45 చిత్రసీమ 8.00 ప్రసంగం 8.15 లలిత సంగీతం 8.45 జానపదగేయాలు 9.30 రసమంజరి 10.00అంటరానితనంపై రూపకం 10.30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

ఉ:—6.30 వందేమాతరం 6.40ఈశ్వర అల్లాతేరేనాం 7.05 లలిత సంగీతం 7.30 ఫిల్మ్‌గానే 8.10 చిత్రసీమ

మ:—2.00 ఫిల్మ్‌గానే 2.20 ఫిల్మ్ గానే 2.50 సుగం సంగీత్

సా:—5.30 కర్నాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మ్‌గానే 7.05 పాశ్చాత్య హిందూస్థానీ సంగీతం 7.20 భారతదర్శిని 7.50 వార్తాలహరి 8.05 రాష్ట్రియగీత్ 9.00 వైరంగ్ 10.30 ప్రసారసమాప్తి.

విజయవాడ

ఉ:—5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాలంపనులు 6.55 ప్రబోధగేయాలు 7.15 సంగీత శిక్షణ 7.45 సుబద్ధసంగీత్

మ:—11.45 చిత్రతరంగిణి 12.05 వింజమూరిలక్ష్మి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడిపంటలు 1.20 చిత్రతరంగిణి 2.10 చిత్రతరంగిణి

సా:—5.55 సుభసంకీర్తన 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 స్థానిక ప్రకటనలు 6.20 గ్రామలక్ష్మి 6.45 చిత్రతరంగిణి 6.50 కబుర్లు 6.55 సేద్యసమాచారం 7.00 రసమంజరి 7.15సంబంధీలు 7.45 యువభారతి 8.00 పురవేదిక 8.30 లలిత సంగీతం 9.15 లలిత సంగీతం 9.30 రసమంజరి 10.00 వింజమూరి లక్ష్మి 10.30 ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

ఉ:—5.55 వందేమాతరం 6.04 తుది ప్పాడల్‌గల్ 6.30 కార్యక్రమ వివరణ 6.35 సంగీతామృతం 7.25 సంగీతమంజరి 9.04 చిత్రగానం

మ:—11.50 మాధ్యమిక పాఠశాలలకు 11.50 వాద్యసంగీతం 12.30 మానిల శెయిదిగల్ 12.50 మెల్లిసై 1.04 చిత్రగానం 2.10 వాద్యగోష్ఠి 3.04 మెల్లిసై

సా:—6.20 మానిలసెయిదిగల్ 6.45 చిత్రగానం 10.00 చిత్రగానం 11.04 ప్రసారసమాప్తి.

ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పుపట్ల ఆంధ్ర ప్రాంతపు మంత్రులు రాజీనామా చేయాలి: పాపిరెడ్డి
ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17 : రాష్ట్ర మంత్రివర్గంలోని ఆంధ్రప్రాంతానికి చెందిన సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని రాజ్యసభ సభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి నేడొక ప్రకటనలో గట్టిగా కోరారు.

ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఏర్పడిన పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ శ్రీ పాపిరెడ్డి తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వ సర్వీసులో ఆంధ్ర సోదరులకు స్థానం లేనప్పుడు హైదరాబాద్‌లో ప్రభుత్వం నడపటానికి ఆంధ్రప్రాంతపు మంత్రులు పదవిలో కొనసాగటం అసందర్భంగా, విరుద్ధంగా వుంటుంది అన్నారు. తమను ఎన్నుకున్న ఆంధ్ర ప్రాంత ప్రజల పట్ల వారికి గల బాధ్యతబట్టి ఆంధ్రప్రాంత మంత్రులంతా తక్షణం రాజీనామా చేయాలని ఆయన అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు వచ్చి అప్పుడే రెండు వారాలు అయింది. రాష్ట్రమంత్రివర్గం ఆ తీర్పును పరిశీలించిన వార్త వచ్చిందికాని, తన విధానం ఏమిటో విస్పష్టమైన ప్రకటన రాలేదు. అయితే ఏది ఏమయినా సరే ముల్కీ నిబంధనలు అమలు చేయటానికే తాము సిద్ధంగా వున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ముల్కీ నిబంధనల క్రింద, హైదరాబాద్ లోగానీ, తెలంగాణాలో ఏ యితర ప్రాంతం లోగానీ, ఆంధ్రప్రాంతంవారు ప్రభుత్వ ఉద్యోగార్హత కోల్పోయారు. ఇక ఆంధ్రప్రాంతం మంత్రులు ఏ మాత్రం పదవిలో కొనసాగటం అసందర్భమైన విషయంఅన్నారు శ్రీ పాపిరెడ్డి.

తెలంగాణాకు ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేకంగా ప్రాంతీయ సంఘం వుండటంతో, ఆంధ్రప్రదేశ్ సమగ్రత యిదివరకే దెబ్బతిన్నది. ఇప్పుడు ముల్కీ నిబంధనలతో విచ్ఛిన్నకరశక్తులన్నీ పూర్తిగా విజృంభించిన స్థితి ఏర్పడింది. ఆంధ్రప్రాంత యువకులు ఇహ తమ రాష్ట్ర రాజధానిలోనే ప్రభుత్వ ఉద్యోగములకుగానీ, ఉన్నత విద్యకుగానీ అనర్హులవుతారు. సమైక్య రాష్ట్రం కోసం ఆంధ్ర ప్రాంతపు భవిష్యత్తుతరంవారి హక్కులను కుదవబెట్టే అధికారం ఎవ్వరికీ లేదు. తెలంగాణాలోని తమతోటి ప్రజలతో సమానమైన ప్రతిపత్తిని ముందు తరంవారికి లేకుండా చేయటం సాధ్యంకాదు.

అన్ని రక్షణలూ కచ్చితంగా చెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధికి మాత్రమే పరిమితం అయివుండాలి. మనం ఆత్మ శుద్ధితో వ్యవహరించడం యివ్వటకయినా అవసరం. సమైక్య రాష్ట్ర పరిరక్షణకు రెండు ప్రాంతాల ప్రజలూ అవసరమైన త్యాగాలు చేయటానికి సిద్ధంగా వున్నదీ లేనిదీ నిర్ణయించుకోవాలి అని శ్రీ పాపిరెడ్డి ప్రకటించారు.

పశ్చిమాసియాపై రష్యా, అమెరికాల ఒప్పందం లేదు: కొసిగిన్
స్పష్టీకరణ

మాస

ము ఖ్యా ని బం ధ న లు :

స్వతంత్ర నిర్ణయం తీసుకోలేని రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా

—కృష్ణాజిల్లా యువజన కాంగ్రెస్ సూచన

విజయవాడ, అక్టోబరు 17: ముఖ్యమంత్రి ఏబంధనల వ్యవహారంపై కృష్ణా జిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గం శ్రీ మురళీధరరావు అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమై ఈ క్రింది కార్యక్రమాన్ని నిర్ణయించింది. భవిష్యత్ కార్యక్రమం నిర్ణయించడానికి జిల్లా అధ్యక్షులు శ్రీ మురళీధరరావుకు అధికారమివ్వాలని తీర్మానించడమైనది. 22వ తేదీన విజయవాడలో జరిగే ఆంధ్ర ప్రాంత విద్యార్థి యువజన ఉద్యోగ వ్రతి నిధుల సమావేశంలో యువజన కాంగ్రెసు వైఖరి నిర్ణయించాలని కార్యాచరణము పేర్కొంటూ అవసరమైతే ఉద్యమాన్ని విశాల ప్రాతిపదికన్పై నిర్వహించాలని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు అనంతరము ముఖ్యమంత్రి వ్యాఖ్యలు 3 కోట్ల మంది ఆంధ్రులకు పుండుపై కారం చల్లినట్లున్నదని, ప్రస్తుత తీర్పు అమలు జరిపినట్లయితే దాదాపు 10 వేల ఆంధ్ర ఉద్యోగులు హైదరాబాద్ నగరంతో కలిసి తెలంగాణా ప్రాంతం నుండి వెలుపలికి రావలసి ఉంటుందని, ఏ ఆంధ్రుడు కూడా రాష్ట్రంలో ఒక ప్రాంతంలో ఉద్యోగం చేయడానికి వీలులేని ఆంధ్రప్రదేశ్ ఎందుకు ఏర్పడిందో అర్థం కావడం లేదనీ, ఆ వ్యవహారాన్ని కప్పిపుచ్చి మంత్రిత్వాలను కాపాడుకుంటూ, ముఖ్యమంత్రి పదవికి లొంగిపోయారని, కొంతమంది ఆంధ్ర మంత్రులు వాస్తవాన్ని ఆంధ్రప్రజలకు తెలియజేయకపోగా భవిష్యత్తుమీ కలలు గంటున్న ఆంధ్ర యువకులు, విద్యార్థులూ, ఉద్యోగస్తుల జీవితాలతో చలగాటం ఆడరాదని ప్రస్తుత మంత్రి వర్గాన్ని ముఖ్యంగా ఆంధ్ర మంత్రులను కార్యవర్గం హెచ్చరించింది. రెండు ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పాటు చేసి సోదరులుగా ఉండేటట్లు చేయటంలో వెనుకాడరాదని, అయితే ఈ సంఘం రాష్ట్ర సమైక్యతకు వ్యతిరేకంకాదని, సమైక్యతకును కాపాడటంలో మంత్రివర్గం విఫలమైంది కాబట్టి పేరొక మార్గం లేదని వివరిస్తూ స్వంత రాజధానిలో ఆంధ్రులు రెండవ తరగతి పౌరులుగా బ్రతకడం ప్రపంచ చరిత్రలోనే లిఖించదగ్గ విషయమని కార్యవర్గం అభిప్రాయపడ్డది. ఈ తీర్పును అమలు జరిపినట్లయితే భవిష్యత్తులో పది సంవత్సరముల వరకూ ఆంధ్ర విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లేవని ఇతర ప్రాంతీయులకు హైదరాబాద్‌లో ఉద్యోగం చేయటానికి అవకాశం కల్పిస్తున్న ఈ ప్రభుత్వం తెలుగువారయిన ఆంధ్రులకు అవకాశం లేకపోవటం జాతికే అవమానకరమని కార్యవర్గం పేర్కొంది.

ఆంధ్రులకు జరిగిన అన్యాయాన్ని ఈ సందర్భంగా ఉదహరిస్తూ తెలంగాణా ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన ప్రతిపత్తినిచ్చి నిధులను మొత్తం ఆ ప్రాంతానికి మళ్లించి పూర్తిగా వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని వదలివేయటం ఆ ప్రాంత అభివృద్ధి సంఘానికి చట్టబద్ధమైన అధికారం ఇవ్వకపోవటం పూర్తిగా కోస్తా ప్రాంతం వదలివేయడం, ఈ సంవత్సరం బడ్జెట్‌లో విద్యుద్దీకరణ కార్యక్రమాన్ని ఏ ప్రాంతానికి విస్తృతపరచిందీ ఈ సందర్భంగా ఉదహరించారు.

ప్రజా ఉద్యమం

పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరిస్తే తప్ప రాష్ట్ర విభజన అనివార్యమనీ అందుకు ప్రధాని అత్యవసరంగా పూనవ తీసుకొనవలసిందిగాను, అంతవరకు ఆంధ్రుల రక్షణకు ప్రజా ఉద్యమం తప్ప వేరొక మార్గం లేదని కార్యవర్గం తెలియజేసింది.

మాటలలో సమైక్యతావాదిగా చేతలలో తెలంగాణావాదిగా ప్రస్తుత ముఖ్యమంత్రి నిరూపించుకున్నారు. ఏ లక్ష్యసిద్ధికయితే శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని పరిత్యజించారో ఆ లక్ష్యాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి సాధించకపోగా తన ప్రకటనల ద్వారా ఆంధ్రులను రెచ్చగొట్టారు. ఈ సందర్భంగా శ్రీ అనగాని భగవంతరావుగారిలాంటి మంత్రులు మరింత ధైర్యంగా ముందుకు రావాలని ఆంధ్ర జాతికి జరగబోవు అన్యాయాన్ని తాను భాగస్వామి కాకుండా ఉండాలని శ్రీ భగవంతరావును కార్యవర్గం కోరుకుంది.

భవిష్యత్ కార్యక్రమం నిర్ణయించటంలో అధ్యక్షుడు శ్రీ మురళీధరరావుతో సహకరించటానికి ఈ క్రింది కార్యవర్గంలోని సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

శ్రీయుతులు కొల్లి రాఘవేంద్రరావు,చింతా, సాంబశివరావు, కడవకొల్లు శివరామయ్య గోవాడ మల్లికార్జునరావు, కె. వి. రామారావు

ఉద్యమ నిర్వహణకు తగిన సన్నాహాలు చేస్తున్నట్లుయువజనకాంగ్రెసుపేర్కొంటూ ఆంధ్ర ప్రాంతంలోని అన్ని జిల్లా యువజన కాంగ్రెసు ప్రతినిధులు, కాలేజి విద్యార్థి ప్రతినిధులు, ఇతర ఆంధ్ర ప్రతినిధులనూ 22వ తేది జరిగే సమావేశానికి హాజరు కావాలని కృష్ణా జిల్లా యువజన కాంగ్రెస్ తీర్మానించింది.

కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గం, బందరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గం మొన్న ఇక్కడ సమావేశమయ్యాయి.

కృష్ణాజిల్లా విద్యాసభ విజ్ఞప్తి

ప్రాథమిక విద్యా ఆర్థిక సహాయ సంఘం ఏర్పాటు

గన్నవరం, అక్టోబరు 17: వివిధరాష్ట్రాలలో ప్రాథమికోపాధ్యాయులకు, విభిన్న స్కేలులు, సర్వీసు నిబంధనలు ఉంటున్నాయని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌వలె, ప్రాథమిక విద్యకు కూడా ప్రైమరీ ఎడ్యుకేషన్ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని మొన్న గన్నవరంలో జరిగిన కృష్ణా జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ద్వితీయ విద్యా వైజ్ఞానిక సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

"ఎయిడెడ్ పాఠశాలలను వెంటనే ప్రభుత్వం స్వాధీనపర్చుకోవాలని, పంచాయితీరాజ్య నుండి పాఠశాలలను తప్పించాలని, హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయులకు కూడా సెలక్షన్ గ్రేడ్ పోస్టులను మంజూరుచేయాలని ఉదారపించను పథకాన్ని 1969 నుండి అమలు పర్చాలని మున్నగు తీర్మానాలను కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఉదయం జరిగిన ప్రతినిధుల సభలో ప్రధాన కార్యదర్శి శ్రీ యు. ప్రసాదరావు ప్రవేశపెట్టిన నివేదిక ఆమోదించబడింది. కొడాలి ఆదిశేషయ్య పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయ కూలీకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలా చార్లెస్ మాట్లాడారు.

శ్రీ డి. సత్యనారాయణ రాజు సభకు అధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌కు దిగువ వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు:

నూతన కార్యవర్గం

అధ్యక్షులు: శ్రీ సత్తు నాగలింగం, ప్రధాన కార్యదర్శి శ్రీ యు. ప్రసాదరావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు జి. ఏసుపాదం, ఎ. రాఘవరావు, ఎ.ప్రసాదరావు, పి. వీరభద్రరావు, కార్యదర్శులు: శ్రీయుతులు ఆర్. శివరామకృష్ణయ్య, ఎన్. నరసింహారావు, సిహెచ్. నాగేశ్వరరావు.

14వ తేదీ సాయంత్రంజరిగిన సదస్సుకు శాసనసభ్యుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు సి. హెచ్. నాగేశ్వరరావు, కె. ఆదిశేషయ్య, ఎం. ఎల్. నారాయణప్ప, జిల్లా పరిషత్ ఉప కార్యదర్శి వి. వి. కృష్ణారావు ప్రభృతులు సోపన్యాసం సమాజం—విద్యా పాత్ర గూర్చి మాట్లాడారు.

సుమారు ఎనిమిది వందల మంది ప్రతినిధులతో పట్టణ వీధులలో భారీఏత్తున పూరేగింపు జరిగింది.

వైజ్ఞానిక కార్యక్రమాలను స్థానిక జుడిషియల్ ఫస్ట్‌క్లాస్‌మేజిస్ట్రేట్ శ్రీ ఎ. ఎల్. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ యు. ప్రసాదరావు అధ్యక్షతన మొన్న సాయంత్రం మహాసభ జరిగింది. శ్రీయుతులు సత్యనారాయణరాజు, కొడారి ఆదిశేషయ్య ప్రభృతులు మాట్లాడారు.

విజయవాడలో జర్నలిజంపై కోర్సు

కొత్త సెనెటర్ల సత్కార సభలో విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 17: ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెట్‌కు కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ఎన్నికైన సెనెటర్లకు మొన్నఇక్కడ స్వాగతసమితి ఆధ్వర్యాన సత్కార సభ జరిగింది.

ఈ సభకు ఏడుగురు సెనెటర్లు హాజరైనారు. వీరు శ్రీయుతులు యార్లగడ్డ రాజగోపాలరావు (విజయవాడ) కిలారు శ్రీమన్నారాయణ (కాకినాడ), డాక్టరు కానకనేని నదాశివరావు (గుంటూరు), వల్లభనేని కృష్ణాజీరావు (ఏలూరు), చనుమోలు వెంకటరావు (వెంగళరెడ్డి) కె. రాములు, (పోలవరం), గొట్టిపాటి మురళీమోహన్ (విజయవాడ).

తొలుత శ్రీ గుండా ధర్మారావు సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ అడ్డుమిల్లి పూర్ణచంద్రరావు కొత్తగా ఎన్నికైన సెనెటర్లను పరిచయం చేశారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీ వెల్లంకి నాగభూషణం మాట్లాడుతూ, నేడు నిరుద్యోగ సమస్య తీవ్రమైనదిగా వున్నదని మన విద్యావిధానం కూడా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేదని, అందుచేత ఉపాధి కల్పనకు అనువైన విద్యావిధానాన్ని రూపొందించాలని చెప్పారు.

విద్యా సంస్థలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం వుండటం అవసరమని కూడా ఆయన అన్నారు.

శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ స్వాగత పత్రం సమర్పిస్తూ, గుంటూరులో వున్న పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌ను సమగ్రమైన విశ్వవిద్యాలయంగా మార్చు చేసి, దాన్ని విజయవాడ— గుంటూరు మధ్య నెలకొల్పాలని, విజయవాడలో జర్నలిజం కోర్సును ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

కొత్తగా ఎన్నికైన సెనెటర్లు తమకు జరిగిన సత్కారానికి 'స్వాగతసమితి' వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ వి. బి. జి. తిలక్ వందన సమర్పణ చేశారు.

హైదరాబాదులో ఆంధ్ర ఉద్యోగుల ఫోరం ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబరు 17: ఆంధ్ర ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు ఆంధ్రప్రాంతంలోని విద్యార్థులను, ఇతర ప్రముఖులను సంప్రదించి ఇందుకుగాను అవసరమైన సకల చర్యలు తీసుకునేందుకు దిగువ పేర్కొన్న కార్యనిర్వాహక సభ్యులతో ఆంధ్రఉద్యోగుల పోరం (హైదరాబాద్) తాత్కాలిక సంఘం ఏర్పడినట్లు, పోరం అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఆంజనేయులు ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేశారు.

కార్యనిర్వాహక వర్గం సభ్యులు : అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారావు, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు—శ్రీయుతులు రామిరెడ్డి, ఆర్.హెచ్. రామారావు, కె. పార్థసారథిరావు, జి. గోపాలరావు, రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఆంజనేయులు, కార్యదర్శులు శ్రీ ఎస్. రాజారావు (అర్గనైజేషన్), శ్రీ ఎం. ప్రసాదరావు (ప్రెస్), శ్రీ ఎం. సూర్యనారాయణ (ఆఫీసు) సంయుక్త కార్యదర్శి, శ్రీ బి. ఎస్. ఎస్. కుమార్, కోశాధికారి శ్రీ వి. వి. ఎస్. ఆర్. కృష్ణమూర్తి, మరో 20 మంది కార్యవర్గ సభ్యులు.

ఆంధ్ర ఉద్యోగుల ఆశలను, ఆశయాలను నెరవేర్చేందుకు త్వరలో జిల్లా శాఖలు కూడా ఏర్పాటు కాగలవని పత్రికా ప్రకటన తెల్పింది.

టీచర్ల బదిలీలు: రాజకీయాలతో ముడి

నేడు రాజకీయాలతో ముడిపెట్టి టీచర్లను బదిలీ చేస్తున్నారని అట్లాగాక న్యాయ సమ్మతంగా బదిలీ జరుపాలని భవనాలు ఉపకరణాలు లేని పాఠశాలలు అనేకం వున్నాయని శాసన సభ్యురాలు శ్రీమతి నరోజనీ ఆనందబాయ్ నిశితంగా విమర్శించారు.

రాయనగర్ స్కూలు హెడ్మాస్టర్ శ్రీ ఎస్. వి. బి. వి. ప్రసాదరావు వైజ్ఞానిక ప్రదర్శన పోటీ ఫలితాల ప్రకటించగా ఎం. ఎల్. ఎ. శ్రీమతి ఆనందబాయ్ బహుమతులను పంచిపెట్టారు. నాటికలు: ఉత్తమ—చెర్రి గారాం (వెదురు పావులూరు), ద్వితీయం: 'వారసత్వం' (ఎలుకపాడు), నృత్యాలు:ఉత్తమం చెదలవుటపల్లి ఆర్. సి. ఎం., ద్వితీయం: కేసరపల్లి ఆర్. సి. ఎం. స్కూలు. గేయ నాటికలు: ఉత్తమం—జేబులోసీసా, ద్వితీయం గురిగింజ— గుమ్మడి రాయనగర్ స్కూల్. ఏకపాత్రాభినయాలు: అసం పూర్ణ రామాయణం ఆర్. సి. ఎం. చెద అవుటపల్లి, పారిజాతాపహరణ 'కాటి సీను' శ్రీ కె. బాలయ్య టీచర్ చేంపాడు.

నూతన అధ్యక్షులు శ్రీ ఎస్. నాగలింగం వందన సమర్పణ చేశారు.

ఘనపురం సమితి సభ్యుడుగా శ్రీ హయగ్రీవాచారి

వరంగల్లు, అక్టోబరు 17: ఘనపురం పంచాయితీసమితి సర్వసభ్య సమావేశంలో పంచాయితీరాజ్య శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ పింగళి విజయపాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ హయగ్రీవాచారి ఘనపురం నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయిన విషయం పాటకులకు విదితమే. (స్వ.వి)



మీ పూర్తి శక్తి, కొనుగోలుకు

జండూ
చ్యవనప్రాశ
అవలేహ్యం
(రాజుఅయిన వచ్చని ఉసిరి ఆపసంనుంచి చేయబడినది)
అనగా మీ పూర్ణ ఆరోగ్యమునకు పోషణ ఇచ్చును.
ఈ దినమే యీ రుచికరము, మామ మామ బాడు రోజనము వంటి టానిక్, శక్తిబలము రోజంతా కలుగుటకు మొదలు పెట్టండి. అందరికి మంచిది.
జండు ఫార్మాస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్
బొంబాయి—400—025.
సేల్స్ డిపోలు : కల్బాదేవి (బొంబాయి)—అహమదాబాద్—భావనగర్—జైపూర్—హైదరాబాద్—చండీఘర్—పాట్నా—జబల్‌పూర్.

PARKER PENCILS
రోజుకు నాలుగు నుండి ఆరు ఎకరాల ప్రయోగానికి ఉపయుక్తం అది ఎన్నటికీ చెడదు అంటారు.

కీటక నాశని ప్రయోగ విధానమును అభివృద్ధి కరంగా మార్చివేసింది.
నివారణ మైక్రాన్
చేతికి నడపబడే స్ప్రేయర్‌మరియు డస్టర్
ఎక్కువ పని చేయ గల అన్నిటికంటే అత్యుత్తమం దృఢత్వంలో అత్యుత్తమం
నిర్మించువారు:
టాపిజి ఎంటర్ ప్రైసెస్
ఎం.1, సాలార్ జంగ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, మోతీ లాల్, బాగీచా - జట్ రోడ్, హైదరాబాద్—500 059
అదిలాబాదు జిల్లాలో :
1. మెస్సర్స్ నాళం అంజారి & సన్సు కం., కెనాల్ రోడ్, విజయవాడ.
2. మెస్సర్స్ ఏ. వి. నరసింహారావు, పట్టుం బజారు, గుంటూరు.
జిల్లా డిస్ట్రిబ్యూటర్‌షిప్‌నకు విచారణలు వంపగోరడమైనది.

విద్యారంగానికి స్వతంత్ర ప్రతిపత్తి: వినోబాభావే సూచన

నాగపూరు, అక్టోబరు 17: న్యాయవ్యవస్థ వలె విద్యా వ్యవస్థ కూడ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి వుండాలని విద్య పై ప్రభుత్వం వలుకుబడిని, అదుపును సాధ్యమైనంత త్వరగా అంతమొందించాలని సర్వోదయ వాయకుడు ఆచార్య వినోబాభావే మొన్నఇక్కడ అఖిలభారత విద్యావిషయక మహాసభ రెండవ రోజు సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

విద్యార్థులు ఫలానా రచయిత వ్రాసిన ఫలానా గ్రంథాన్ని చదివి తీరాలని ఒత్తిడి చేసే హక్కు ప్రభుత్వానికి వుండరాదని ఆయన అన్నారు.

విద్యా వ్యవస్థను మరింత శక్తిమంతం చేయడానికి, ప్రస్తుత కాలపు అవసరాలు తీర్చడానికి (1) మానసిక స్వాస్థ్యం, (2) పరిశ్రమ, (3) సహకారం అనే అంశాలను దానిలో చేర్చాలని ఆయన కోరారు.

మానసికస్వాస్థ్యం గురించి ప్రస్తావిస్తూ, ప్రజల మనస్సులు యిప్పుడు అమితంగా ఒత్తిడికి లోనవుతున్నాయని, వారిని ప్రశాంత చిత్తులుగా వుంచడం అవసరమని చెబుతూ పరాతీత తత్వం పేరిట ప్రాచీన గ్రంథాల శక్తిని స్వీకరించడానికి నిరాకరించరాదని ఆయన చెప్పారు.

పరిశ్రమను గురించి ప్రస్తావిస్తూ, వ్యవసాయం విద్యా వ్యవస్థలో అంతర్భాగం కావాలని, ప్రతి విద్యా సంస్థకు ఒక క్షేత్రం వుండాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులు దానిలో ప్రతిరోజు కొన్ని గంటల సేపు పని చేయాలని ఆయన కోరారు.

అన్ని భాషలకు దేవనాగరిలిపివినియోగం

వినోబాభావే ఉద్బోధ

నాగపూర్, అక్టోబరు 17: దేవనాగరి లిపిలో వ్రాయకపోతే తాము ఎవరి వద్ద నుండి ఎలాంటి లేఖ వచ్చినా చదవబోమని సర్వోదయ వాయకుడు ఆచార్య వినోబాభావే మొన్న అఖిలభారత విద్యావిషయక మహాసభ రెండవ రోజు సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

దేవనాగరిలిపిఖచ్చుడురెండు, మూడుభాషలను మాత్రమే ఉపయోగించబడుతున్నదని, అన్ని భారతీయ భాషల ఆధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ఇంగ్లీషు బోధనకు దేవనాగరి లిపిని ఉపయోగించాలని ఆయన అన్నారు.

దేవనాగరి లిపిలో ఆయన చైనా, జపాన్, జర్మన్, ఇంగ్లీషుభాషల్లోనిఘంటువులనువెలువరించడానికి ఆయన పథకం చేస్తున్నారు.

గెరిల్లా స్థావరాలపై ఇజ్రేల్ దాడి

టెల్‌అవీవ్, అక్టోబరు 17: సిరియా, లెబనాన్‌లలోని నాలుగు గెరిల్లా స్థావరాలపై ఇజ్రేలీ విమానాలు మొన్న దాడి చేసినట్లు సైనిక శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ దాడులు జరిపిన అన్ని విమానాలు సురక్షితంగా తిరిగి వచ్చినట్లు కూడా ఆయన చెప్పారు.

విదేశీ గూఢచారి సంస్థలపై బహిరంగ విచారణ: వాజపాయ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 17: అమెరికా గూడచారి సంస్థ 'సి. ఐ. ఎ.) కార్యకలాపాలపై ప్రభుత్వం ఒక శ్వేత పత్రం ప్రచురించాలని దేశంలో పని చేస్తున్న అన్ని విదేశీ గూడచారి సంస్థలపై బహిరంగ విచారణ జరపాలని జనసంఘం అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజపాయ్ మొన్న కోరారు.

సోవియట్ గూడచారి పోలీసు విభాగమైన కె. జి. బి. , మరిపెక్కు యితర సంస్థలవలె సి. ఐ. ఎ. కూడా మన దేశంలో పని చేస్తున్నదన్న మాట వాస్తవమని ఆయన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆ సంస్థలు చేసే పనే అదని, కాని వాటి పై నిఘా పెట్టి అవి దేశానికి ప్రమాదకరంగా తయారైనప్పుడు వాటి పై చర్య గైకొనడం ప్రభుత్వం చేయవలసిన పని అని ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్ గురించి ప్రస్తావిస్తూ, యిటీవలి కాలంలో సోవియట్ ప్రచార సాధనాలు భారత కమ్యూనిస్టు పార్టీ, దాని మద్దతుదారులు ఒకే భాషను ఉపయోగించడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. సోవియట్ యూనియన్‌తో తమ పార్టీ గట్టి స్నేహాన్ని కోరుతున్నదని తాము పునరుద్ఘాటిస్తున్నామని, అయితే మనలను అదుపుచేసే ప్రయత్నం జరిగితే ఈజిప్టులో సంభవించిన పరిణామమే యిక్కడ కూడ సంభవిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

—:o:—

కలకత్తా, అక్టోబర్ 17 : మహాత్మా గాంధి సన్నిహిత సహచరుడు, భారత అదిమానవ పరిశోధనా సంస్థ హాబీ డైరెక్టర్ ప్రొఫెసర్ నిర్మల్‌కుమార్‌బోస్ మొన్న ఉదయం దక్షిణ కలకత్తాలోని ఒక నర్సింగ్ హోమ్‌లో మరణించారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు ఆయన చాలా కాలంగా కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.

సహకార సంఘాల్లోని ఉద్యోగుల బర్తరఫ్

పశ్చిమ గోదావరి జిల్లా సహకార సిబ్బంది ఆందోళన

ఏలూరు, అక్టోబరు 17 : సహకార సంఘాలలో చాలా కాలంగా పనిచేస్తున్నప్పటికీ, సహకార వ్యవహారాలలో శిక్షణ లేదన్న కారణంపైన, వారిని ఉద్యోగాలనుంచి బర్తరఫ్ చేస్తున్నందుకు పశ్చిమ గోదావరి జిల్లా సహకార సంఘం ఉద్యోగుల సంఘం ఆందోళన చెందుతోంది. ఉద్యోగాలలో ఉన్నవారికి సహకార వ్యవహారాలలో శిక్షణ నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరడం మొదలయిన ముఖ్య విషయాలను చర్చించడానికి ఈ సంఘ సర్వసభ్య సమావేశం నవంబర 12వ తేదీ ఏలూరులో సమావేశమవుతున్నది అని ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పు రామారావు తెలియజేశారు.

డి. ఎం. కె. పట్ల మనోహరన్ విదేయత

మద్రాసు, అక్టోబరు 17: ఎం. జి. ఆర్. సమస్యపై డి. ఎం. కె. సాధారణ మండలి నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు శ్రీయుతులు. కె. మనోహరన్, ఎస్. ఎస్. రాజేంద్రన్ వాగ్దానం చేశారని, పార్టీ నాయకుడు శ్రీ ఎం. కరుణానిధి మొన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ప్రపంచ బ్యాంకు తోడ్పాటుతో

రాష్ట్రంలో మార్కెటింగ్ యార్డ్‌ల అభివృద్ధి: మంత్రి మునిస్వామి వెల్లడి

కర్నూలు, అక్టోబరు 17 : ప్రపంచ బ్యాంకు సహాయంతో రాష్ట్రంలో మార్కెట్ యార్డ్‌లను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఒక ప్రాజెక్ట్ నివేదిక తయారు చేసింది.

మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ మునిస్వామి ఈ విషయం ప్రకటిస్తూ, ఈ ప్రాజెక్టుకు 45 కోట్ల రూపాయల ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని, అంతర్జాతీయ అభివృద్ధి సంఘం (ఐ. డి. ఎ.) కూడా దీనికి సహాయపడగలదని భావించ బడుతున్నదని తెలియ జేశారు.

మంత్రి మొన్న ఇక్కడ మార్కెట్ త్యాంటీకకు ప్రారంభోత్సవం చేశారు.

అస్సాంలో శాంతి రక్షణకు చర్యలు

ఫక్రుద్దీన్ సూచన

షిల్లాంగ్, అక్టోబరు 17: శాంతిభద్రతల రక్షణ యంత్రాంగాన్ని పటిష్టం చేయవలసిందనీ, ప్రజలతో సన్నిహితంగా ఉండేందుకు మంత్రులను, శాసనసభ్యులను, ప్రతిపక్షాలకు చెందిన శాసన సభ్యులను కూడా అల్లర్లు జరిగిన ప్రాంతాలలో పర్యటనకు పంపవలసిందనీ అస్సాం ప్రభుత్వానికి తాము సూచించినట్లు కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్ మొన్న రాత్రి చెప్పారు.

శ్రీఅహ్మద్ అల్లర్లు జరిగిన కొన్ని ప్రాంతాలను హెలికాప్టర్‌నుంచి సూశారు. అనంతరం గౌహతిలోను, విద్యార్థి నాయకులతోను సంప్రదించారు.

దులైజాన్‌లో కర్ఫ్యూ

దిబ్రుగర్‌కు 67 కిలో మీటర్ల దూరంలోని దులైజాన్‌లో కర్ఫ్యూను మొన్నటాదా కొనసాగించారు. ఈ పట్టణంలో మొన్న రాత్రి స్వల్ప టపాకాలు, హత్యలు జరిగాయి. మొన్న ఏకాంతి సంఘటనలు జరుగలేదు.

—:o:—

మద్రాసు, అక్టోబరు 17: ద్రవిడ మున్నేత్ర కజగంలో గం ఎం ఎం రోజులుగా సాగిస్తున్న కలహాంపర్వం ఇన్ని సంవత్సరాలుగా ఏకాంతపు పార్టీగా ఉన్న దాని ప్రతిష్టను అది నిలుపుకోవటం కష్టం కాగలదని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

ఈ కఠినమైన పందెపు విజేతకు బానెట్‌లోనున్న తోటి డ్రైవరు-
ఎల్‌జి పవర్ బ్రేక్

1971లో జరిగిన దక్షిణ భారత మోటారు ర్యాలీ ఎల్‌జి పవర్ బ్రేకులు వాస్తవికమైన పరీక్ష. ఏమంటే—వెయ్యి మైళ్ల దూరం — పైగా వర్షాకాలంలో 7 నగరాలు, 36 పట్టణాలు, 105 గ్రామాలు, 13 రైల్వే క్రాసింగులు మరియు 250 మైళ్ల హాట్ రోడ్, కొండ పంపులు దాటడమంటే మాటలు కాదు. బయలుదేరిన 23 గంటలకు శ్రీ ఎమ్. మింట్లర్ రాడ్ ఎల్‌జి పవర్ బ్రేక్ తోడింపబడిన తన అంబాసడర్ కారును సరిగ్గా గెలువు స్తంభం దగ్గర కీర్‌మని చిటికలో ఆపగలిగాడు. అయినా అతను ఎంత ప్రశాంతంగా కన్పిస్తున్నాడో మీరే చూడండి.

మీరు కూడా మీ బానెట్ కింద మరొక డ్రైవరును ఉంచుకోండి.

మీరు బ్రేకు వేసినప్పుడల్లా – బానెట్‌లో ప్రచ్ఛన్నంగా వున్న ఎల్‌జి పవర్ బ్రేకు అవసరమైన పెడల్‌లోనుకు 50 పౌనులదాకా తగ్గిస్తుంది. అమ్మకం తర్వాత విస్తృతమైన సర్వీసు సౌకర్యాలు దేశవ్యాప్తంగా లభిస్తాయి. ప్రతీ పట్టణంలోను మా ఎల్‌జి డీలర్లు మీ కార్లకు ఎల్‌జి పవర్ బ్రేకులను అమర్చడానికి సహాయపడడానికి ఎంతో సంతోషిస్తారు.

ఉచితంగా లభించే మా చిన్న సచిత్ర పుస్తకం కావాలంటే ఈ చిరునామాకు వ్రాయండి:

ఎల్‌జి ఎక్విప్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఇండియా హౌస్, బ్రిటీ రోడ్డు
కోయంబత్తూరు 18

అతి వేగంలోనైనా, తక్కువ వేగంలోనైనా ఎల్‌జి పవర్ బ్రేకు నిలపడంలోను, నడపడంలోను మీ శ్రమను నివారిస్తుంది.



ELGI
POWER BRAKE
ఎల్‌జి పవర్ బ్రేక్—ఏమా బానెట్‌లో మరో ఏమా తోటి డ్రైవరు
ELGI-6976

గంటల పంచాంగం

శ్రీ పరీధావి సం. ఆశ్వయుజ శుద్ధ దశమి 1972 సం. అక్టోబరు 18 బుధవారం బు. దశమి ఉ. 7–24, ధనిష్ఠ సా. 4–58, వర్జ్యం రా. 11–56 ల 1–29 కు.

శు. ఏకాదశి అక్టోబరు 19 గురువారం సు. ఏకాదశి ఉ. 6–16, ఏష్యా ద్వాదశి తె. 4–19, శతభిషం సా. 4–10, వర్జ్యం రా. 10–09 ల 11–39 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేయువి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీపరీధావి సం. ఆశ్వయుజ శుద్ధ దశమి
బుధవారం

పరిశ్రమలలో ఉద్యోగాలు

ప్రభుత్వరంగంలో, ప్రయివేటు రంగంలో పరిశ్రమలు పెరుగుతూ వున్నకొద్దీ స్థానికులకు ఆ పరిశ్రమలలో ఉద్యోగ లబ్ధికి సంబంధించిన సమస్యలు ఏర్పడుతున్నాయి. కొన్ని రకాల ఉద్యోగాలను స్థానికులకు కేటాయించాలన్న వాదం గూడా బయలుదేరింది. అందుకు తగిన చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలు కుతూహలపడుతున్నాయి. రు 500; అంతకు లోపు జీతాలు గల ఉద్యోగాలను ప్రభుత్వ రంగంలో విధిగా స్థానికులకే ఇవ్వాలని ఇటీవల కొన్ని రాష్ట్రాలు కోరుతూ వస్తున్నాయి.

ఇప్పుడు ఈ వ్యవహారం గురించి ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగం పరిశ్రమలలోనేమి, ప్రైవేటురంగంపరిశ్రమలలో నేమి, స్థానికులలో అర్హులు ఉన్నప్పటికీ వారికి ఉద్యోగాలలో సముచితమైన వాటా నిరాకరించబడుతున్నదని శ్రీ వెంగళరావు ఆరోపించారు.

ఈ రకమైన పరిస్థితి ఏర్పాటు ఆలోచించినా సజావు అయినది కాదు. అనేక రకాల ఇతర సమస్యలకు దారి తీయడానికి సమర్థమైన లక్షణాలు దీనిలో ఇమిడి ఉన్నాయి. శ్రీ వెంగళరావు ఢిల్లీలో ఈ అన్ని విషయాలను పరిశ్రమల అభివృద్ధి మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో మాట్లాడి వుంటారు. కేంద్రం అధీనంలో వున్న పరిశ్రమల సంస్థలలో రిక్రూట్‌మెంటు పద్ధతు అను గురించి తాము శ్రీ సుబ్రహ్మణ్యంతో చర్చించి వున్నామని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే, అది ఒక్క ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగాలతో మాత్రమే తీరదు. పరిశ్రమలలో గూడా స్థానికులకు ఉద్యోగావకాశాలు అధికాధికం కావలసి వుంటుంది. ఆ పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటురంగంలోనూ వుంటాయి. కాబట్టి ఈ రెండు రంగాల పరిశ్రమలలో ఉద్యోగ వ్యవహారాన్ని గురించి కేంద్రము, రాష్ట్రాలు ఆలోచించుకొని, ఒక సుస్పష్టమైన మార్గాన్ని, నిర్దుష్టమైన సూత్రాలను రూపొందించుకొనవలసి వుంటుంది. ఇప్పుడు శ్రీ వెంగళరావు కృషివల్ల ఈ ఉద్యోగావకాశాలను గురించి ఒక సమ్యక్ మార్గం ఏర్పడితే, అప్పుడు ఈ రకమైన సమస్యలు చాలా వరకు పరిష్కారం కాగల అవకాశం ఏర్పడుతుంది.

దినఫలం

18–10–1972 బుధవారం

శకం. 1894 ఆశ్వయుజ మాసం 26

మాతన వ్యవహారాలకు

అక్టోబరు 18 బుధవారం—మంచిది. 19 గురువారం—ఉదయం గం 6—16 వరకు మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం 4—10 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు

అక్టోబరు 18 బుధవారం—తిథిమంచిది. సాయంత్రం గం 4—55 వరకు నక్షత్రం మంచిది. (మిత్రయోగం మంచిది. తరువాత సామాన్యం (మానవయోగం మంచిది.) 19 గురువారం—ఉదయం గం 6—16 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం 4—10 వరకు నక్షత్రం సామాన్యం (వజ్రయోగం మంచిదికాదు.) తరువాత మంచిదికాదు. (ముద్గరయోగం మంచిదికాదు.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించ వలెను)

మేషం:

వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. అశ్వనీ నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం:

మీకు ముందుగా ఉపయోగించగల వస్తువులను కల్పుకొంటారు. ప్రయాణాలు అనుకూలంగా వుంటాయి. వైవాహికాలు నెరవేరతాయి. రోహిణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మిథునం:

ఇనివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వినోదాలకై పాల్గొంటారు. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కర్కాటకం:

ఈదినం మీకార్యక్రమాలలో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. పునర్వసు నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వృత్తిలో ముఖ్యమైన వస్తువులను కల్పుకొంటారు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. కుటుంబ సంతోషం లభిస్తుంది. పుష్య నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య:

ఏ వ్యవహారంలోను యితరుల మీద ఆధారపడడం తగదు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఆడంబరంగా సేవ్యయం [illegible] జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల:

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. చిత్తా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృశ్చికం

కొన్ని వ్యవహారాల్లో ఆదాయం కంటే ఆడాపుడి ఆధికంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. బంధుమిత్రులను కల్పుకొంటారు. అనూరాధా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు:

అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మకరం:

వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. శ్రవణ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కుంభం:

అన్నివ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. బంధుమిత్రులను కల్పుకొంటారు. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం:

మీతాలూకు మనుష్యులే కొన్ని వ్యవహారాల్లో మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఆర్థిక వ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ఉత్తరా భాద్రపద నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

—మహేష్

పెరిగిపోతున్న ధరలు: తరిగిపోతున్న నైతిక విలువలు

మాఊరిసమస్య

నెల్లూరు జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు తోడు, పెరిగిపోతున్న ధరల సమస్య ప్రజలకు మరింత ఆందోళన గొలుపుచున్నది.

పేద మధ్యతరగతి రైతులు ఇండ్లలో చిల్లిడు ధాన్యంలేదు. ఎటువెళ్లుటకు మనసొప్పక, ఇతరులతో తమ స్థితిగతులు చెప్పుకొన లొచ్చగించక, అధికధరలు పెచ్చరిలి తిండిగింజలు కొనలేక యమలోకాలను అనుభవిస్తున్నారు. లోలోన కుమిలిపోతున్నారు.

మెట్టతాలూకాలలో 20, 30 ఎకరముల భూమిగల రైతులు కూడ, తిండిగింజలు కొని తినవలసిన దుస్థితికి లోనైవున్నారు. ఎవరో కొద్దిమంది పెద్ద భూస్వాములకొనుమారుతప్ప, ధనికరైతులలోను, చెక్కుమంది అవసరాలకే అప్పులు తీర్చుకొనుటకో పండినవరకు అమ్ముకొని నేడు అనేక అవస్థలు పడుతున్నారు.

వ్యవసాయ కూలీలు, మైకాకార్మికులు, చేనేతవనివారు తదితర పేద ప్రజలు సహా మధ్యలో చిక్కుకపోయిన పడవవందముగా జీవితాలతో పోరాడుతున్నారు. ఎవరినైన పలుసార్లు ప్రాదేయపడి, వున్నవి కొన్నా లెగనమ్ముకొనో బజారుకెళ్ళితే మండిపోయే ధరలతో మరింత కృంగిపోతున్నారు.

పుట్టిజొన్నలు వెయ్యి

రైతులనుండి రు.500—00లకు కొనుగోలు చేసిన పుట్టివడ్లు, నేడు రు. 750—00 లు అమ్ముతున్నారు. రు. 700—00లకు కొన్న జొన్నలు, వెయ్యి రూపాయలకు విక్రయిస్తున్నారు. 6 వందల వంతున్న బరీదు చేసిన రాగులు, నజ్జలు నేడు 8 వందల రూపాయలకు తక్కువ రావని అంటున్నారు.

ఇవేకాదు. రైతులు పండించిన ప్రతిసరుకు అవసరాలకొద్దీ అమ్ముకొని తిరిగి అవే సరుకులు కొనవలసి వచ్చినప్పుడు, రూ.100 లకు 25 రూపాయలనుండి, రూ. 50 ల వరకు పెచ్చు యిచ్చి తెచ్చుకోవలసి వస్తున్నది.

ఇవి యన్నీ మొత్తంలుగా, బస్తాలుగానే వారికి యిచ్చే ధరలు మాత్రమే. చిల్లర ధరలు మరం వేరుగ వున్నవి. టోకు ధరలకు సంబంధించిన చిల్లర ధరలకు సంబంధమే వుండదు. సరుకు సహితం మారిపోతుంది. తరగతులుగా విభజించబడుతుంది. అందులో యింకెన్నో అంతర్నాటకాలు జరిగిపోతున్నవి. తీసుకవెళ్లే మనుషులను బట్టి ధరలు నిర్ణయించబడియున్నూ వుంటారు.

బియ్యము తదితర ధాన్యాలవిషయమేకాదు, టీనాజనర వస్తువుల ధరలన్నీ, యిల్లాగే ఖిరాగ్గాన్ని చేరిపోతున్నవి.

చిల్లర ధరలు

మొలగొలుకులు బియ్యం కిలో రు.1.50ల రెండవ రకం బియ్యం రు. 1—30 లు, నూకలు రు. 1—10 లు, జొన్నలు రు. 1—00లు, రాగులు, నజ్జలు రు.0—90లు, మినపపప్పు కిలో రు. 3—40లు, కందిపప్పు రు. 2—30లు, పెసరపప్పు రు. 2—50లు, నూనె రు.4—50లు, చక్కెర రు.3—50లు, కిరోసిన్ లీటరు రు.0—80 లు అమ్మబడ్డాయి.

కోరాగుడ్డ ప్రభుత్వ నియమితధర 1వ రకం మీటరు రు. 2—10 లు, రెండవ రకం రు. 1—40 లు, పల్లు రు. 2—41లు లాంక్లాతు రు. 3—19 లు, కానీ యీధరలకు ఎచ్చట దొరుకవు. పెద్ద పెద్దషాపుల్లో తరచు వచ్చే బాతాదారులకు మాత్రమే, ప్రత్యేకముగా చెప్పి యివ్వబడుతుంది. మిగతా ఎవ్వరెళ్ళినా స్టాకులేదని చెప్పడం మామూలు.

చిల్లరకొట్టుల్లో అన్నిరకాలు కొల్లలుగా వుంటాయిగాని, ఆధరలు అన్నింటిలోగా సమయసంధర్భాలబట్టి ధరలు మారుతూ వుంటున్నవి.

చక్కెర, కిరసనాయిలు పరిస్థితులు కూడా యిల్లాగే వున్నవి. గత సంవత్సరం చక్కెర పంపకంలో ప్రభుత్వంవారి ప్రమేయం లేకుండానే, మార్కెట్టులో కిలో రు.2—00 లెక్కను ఎంత అవసరమైన దొరికేది. యీ సంవత్సరం గత సంవత్సరమార్కెట్టు రేటుకు మరొక 10 నయాపైసలు తోడుచేసి, కిలో రు. 2—10ల లెక్కను విక్రయించవలసివచ్చినట్లుగా ప్రభుత్వం వారు నిర్ణయించారు. యీధరలైనా అవసరాలకు సరిపడునంత ఎవ్వరికీ యివ్వరు. యిందులోనే రకరకాలైన దేనాలు చాలా వున్నవి. కిరసనాయిలు పరిస్థితియింతే, కీటరుకు తక్కువ యివ్వరు. నిరయమితవేళల్లో నియమిత స్థానానికి వెళ్ళి తెచ్చుకోవాలి. వారు కాపీకెళ్ళినారని అంటే, కనిపెట్టుకొని వుండాలి. యిప్పుడు వీటుకాదని చెప్పక, కిమ్మనకుండ తిరిగి రావాలి. యీ అవస్థలన్ని పడడానికి సామాన్య ప్రజలు పెచ్చు ధరలతో నిగడుపవలసి వస్తున్నది. పైగా యిట్టి నిర్బాట్లు టపుసులో తప్ప పల్లెల పరిస్థితులు ప్రభుత్వం వారు అసలు ఆలోచించట్లు కూడా లేదు.

పల్లెలలో రెట్టింపు ధరలు

ఈ ధరలన్నీ నెల్లూరు బజారుకు చెందినట్టివి. తాలూకాలలో పల్లెలలో ధరలు వేరుగావున్నవి. నెల్లూరులో రెండవ రకము అమ్మే బియ్యం, పల్లెలలో స్పెషలు బియ్యము చెప్పబడుతున్నవి. నెల్లూరులో రు.1—75ల అమ్మే రెండవరకము కోరాగుడ్డ, పల్లెలలో ప్రథమ తరగతిగా రెండు రూపాయిలమండి రు. 2—50 లు వరకు అమ్ముతున్నారు. యిచ్చట రు. 13—00 లు అమ్మే 40నెం. నేత చీర, పల్లెలలో 60 నెంబరు చీర రు. 14—00లు నుండి 16రూ.ల వరకు విక్రయిస్తున్నారు.

వెంకటగిరి, గూడూరు, సూళ్ళూరుపేట నాయుడుపేట, రాపూరు, సైదపురం, ఆలేడు, పొదలకూరు ఆత్మకూరు తాలూకా అనంతసాగరం కలువాయి, కరంపాడు పేట ఎదవల్లి, ఉదయగిరి, సీతారామపురం, వింజమూరు, కావలి, బిట్రగుంట, జలదంకి గౌరవరం మొదలగు పెద్ద గ్రామాలలో తాలూకా కేంద్రాలలో పేదల ఎక్కువగా వున్న పల్లెలలో నెల్లూరులో కిలో రు.1.30ల అమ్మే బియ్యం, రు. 1—50 ల నుండి రు. 1—75 లు వరకు అమ్ముతున్నారు. రు. 1—20 ల అమ్మే నూకలు, రు.1.20 నుండి రు. 1—50 లు వరకు విక్రయిస్తున్నారు.

మరీ ముతికరకం మరుపూటకు నిల్వవుంచకనవీలు అని బియ్యం ఎచ్చటనుండి తెచ్చారో నేమోగాని, పరిస్థితులను బట్టి, రు.1.25ల నుండి రు. 1—50 లు వరకు వసూలు చేస్తున్నారు.

ప్రతివస్తువు పరిస్థితి యిల్లాగే వున్నది. నెల్లూరులోవున్న ధరలపై రూపాయకు 10 పైసలనుండి 40 పైసల వరకు పెచ్చు ధరలు నిలమ్ముతున్నారు. వీటిని అదుపుచేసే మార్గాలేవి? పరిష్కారానికి ఆచరణేది?

పన్నులు పాటిస్తే

ఉల్పత్తి కొరతవల్ల ధరలు పెరుగుచున్నట్లు కొందరంటున్నారు. అవసరానికి మించిపున్నట్లు ప్రభుత్వం చెపే సరుకులమాట చేమిటి? అని మరికొందరు అంటున్నారు. అసలీరంగాన్ని ప్రభుత్వం రిగా స్వాధీనం చేసుకొంటే అన్ని సమస్యల తీరుతుందని యింకొందరంటున్నారు. పాలు మావారుబజార్ రంగాలల్లో ప్రవేశించి ప్రజలకు సరిగించినదేమిటి? అని మరికొందరు చెప్పుచున్నారు.

నిలువచేసేవారిని, బ్లాకు మార్కెట్టు దారులను అందుకు దాధ్యులయ్యే ఉద్యోగులను కటినముగా శిక్షించాలని కొందరంటున్నారు. ఇవన్నీ తుడిచేస్తుట? అని యింకొందరంటున్నారు.

పిట్టన్నింటికి తోడు, పంచాన్ని, ఆర్థికరంగాన్ని కలుపితంచేస్తున్న కొంగ డబ్బు గూర్చి, ప్రభుత్వ లోటుబడ్జెటులుగూర్చి అన్నింటికి అవసరమైన నైతిక ప్రమాణాలను గూర్చి ముఖ్యముగా ఆలోచించడం అవసరమేనని పలువురు అంటున్నారు.

ఇవియన్ని చెప్పుకొంటే త్వరగా జరిగే పనులుకవు, అధికధరలను అదుపుచేయు ప్రయత్నించడం. దిక్కుతోచక కృంగిపోతున్న అత్యధిక ప్రజలవి జీవన మార్గాలుచూపు ప్రయత్నించడం ఎంతేని అవసరం

మాటలతోనే కాలయాపన జరిగితే, యిట్టి పల్ల ఆత్మకూరు తాలూకా గంగుంటవద్ద నజ్జల లారీని ఆటకాయించి కోపగొన్నలాంటి పీతి బ్యాన్మైన మరెన్ని సంఘటనలనో నివారణ తావచ్చు.

—గగా రమణయ్య

కాలని ఏర్పరచాలి

(10రూపాయల బహుమతి పొందినలేఖ)

మా వూరిలో దాదాపు పదునెనిమిదిసంవత్సరాలనుంచి హరిజనులు కొందరు ధర్మదాయ స్థలంలో వూరిగుడిసెలు కట్టుకొని ఉంటున్నారు. గట్టి ఇళ్లు నిర్మించుకుందామని ఎవరయినా అనుకున్నా కాపీచెయ్యమంటారేమోనని భయం. అక్కడ ఉంటే అగ్ని ప్రమాదాల భయం వేరే!

మావూరి హరిజనులకి కాలనీ ఏర్పరచటం అత్యవసరం.

పానుమావూరం పోస్టు కునుకుర్తి అడెన్సు. అద్దంకి తాలూకా కొత్తకోట గ్రామం.

ఆళుమరి సత్యం,
జియ్యమ్మవలస, సెకండరీగ్రేడు అసిస్టెంటు
పార్వతీపురంతాలూకా. జి.వ. హైస్కూలు.

పెడనకి పడకలు కావాలి

పెడన కృష్ణా జిల్లాలోని మేజరు పంచాయతీ గ్రామం. జనాభా 15000 దాకా వుంటుంది.

అయినా మా ఆసుపత్రిలో రోగులకి పడకల లేవు. ఎం. బి. బి. ఎస్. డాక్టరు లేరు. కనీసం ఏది పడకలు, ఒక ఎం. బి.బి.ఎస్. డాక్టరుని నియమించటం చాలా అవసరం.

బందరు తాలూకా కపలకుంట జోసన్,
పెడన

జియ్యమ్మవలస సమస్య

జియ్యమ్మవలస గ్రామంలో జి. వ. హైస్కూలు ఉంది. ఇక్కడినుంచి ఎటు వెళ్లాలన్నా 8 మైళ్ళు నడిస్తే బస్సుదొరుకుతుంది.

వానాకాలంలో ఇళ్లూ, గెడ్డలూ దాటాలి. ఈ వినాయకవితి సెలవులకి నేనూ మరికొందరు ఉపాధ్యాయుల గ్రామాంతరం వెళ్లాము. 12 వ తేదీ బడికివస్తూ ఉండగా సంభవస్రవ్వల ఇళ్లూ గెడ్డలూ నీరతీంగా వచ్చాయి. మాకి విషయం తెలియక గెడ్డవరకు వెళ్లి వెనక్కి తిరిగివచ్చాము. మరునాడుకూడా నీరు తగ్గని కారణంగా పార్వతీపురం పోస్టులో సెలవు కాగితం వేశాము.

ఒక టీచరు మాత్రం వీరఘట్టంలో దిగి శంకుకుంటూ బడికి వచ్చారు!

రాకపోకలకి తగిన సదుపాయాలు కావాలని పెద్దలని కోరుతున్నాను.

ఆళుమరి సత్యం,
జియ్యమ్మవలస, సెకండరీగ్రేడు అసిస్టెంటు
పార్వతీపురంతాలూకా. జి.వ. హైస్కూలు.

నీటికరువు

దుబ్బాక మెదక్‌జిల్లాలో ఒక గ్రామం. మా ఈ ఊరిలో పల్లాలు ఉన్నాయి. వాటిలో నీరు మాత్రం లేవు.

తరిబయట బావులు ఉన్నాయి. వాటిలోనూ నీరు కరువయ్యాయి.

నల్లాలు నడపించమంటే కడవకి అర్ధరూపాయి అంటారు.

ప్రజలకి నీరు చేపేది పంచాయతీ అంటారు—మళ్లీ!

బి. కృష్ణహరి.
దుబ్బాకపోస్టు.

50 ఏళ్ల సేవ

'సారస్వత నికేతనం'

పేటపాలెంలోని సారస్వత నికేతనం గురించి మాట్లాడుతూ అది కేంద్రపఠనాలయం కాదు. మాబోటివారికి తీర్థయాత్రాస్థలం. ఎందుకంటే 'మహాత్మాగాంధి ఉపయోగించిన చేతికర్ర ఇక్కడ పదిలపరచ బడింది' అన్నారు. మైసూరు రాష్ట్ర వయోజన విద్యా కమ్రాల అధ్యక్షులు శ్రీ టి.మాదయ్య గౌడ 1949లో. అప్పుడు దక్షిణ రాష్ట్రాల నియోజనవిద తాలూకా సమావేశం పేటపాలెంలో జరిగింది.

అసలు పేటపాలెం గ్రంథాలయం తంతు స్థాపన 1929లో గాంధిగార చేశారు. ఆవరణలో ధనస్తంభాన్ని బాబూ రాజేంద్రప్రసాద్ గార ఆవిష్కరించారు.

100 పుస్తకాలు

ప్రజలు కొందరు బహూకరించిన 100 పుస్తకాలతో మొదలయిన పేటపాలెం గ్రంథాలయం ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో పెద్దదిగా పరిగణించ బడుతోంది. ఇందులోని పుస్తకాలు తెలుగు అకాడమీ వారు ఉపయోగించుకుంటున్నారు. ఇది అందరికీ గర్వకారణమే.

1918లో 'హిందూ యువజన సంఘం' అనే పేర ఒక పఠనాలయం ప్రారంభం అయింది. దానికి శ్రీ పూటుకూరి సుబ్బరామశ్రేష్ఠిగారు రు. 1500ల ఒక ఇల్లు దానం చేశారు. 1924లో ఆంధ్రప్రాంతం వర్యటిస్తున్న సేట్ జమనాలాల్ బజాజ్ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. దానిపేరు సుబ్బరాయ మహల్ అని పెట్టారు. కాని కొంతకాలం తరువాత అది సారస్వత నికేతనంగా మారిపోయింది. 1935 లో మరణించే వరకూ సుబ్బరామశ్రేష్ఠిగారు దానికి అన్ని విధాల సహాయం చేస్తూనే ఉన్నారు. వారి తరువాత వారి సతీమణి శ్రీమతి కమలాంబగారు, టంగుటూరి ప్రకాశం పంతులుగారు, దునుమల్లి శ్రీనివాసరావు పంతులుగారు, నేడు శ్రీ పూటుకూరి జయరామదాసుగారు కృషి చేస్తూనే వచ్చారు.

3,000 గ్రంథాలు

ప్రస్తుతం సారస్వత నికేతనంలో 3700 గ్రంథాల వరకున ఉన్నాయి. ఇందులో తాటాకుని ఎన్నో ఉన్నాయి. కొన్ని హైదరాబాదుకి పరిశోధన నిమిత్తం తీసుకువెళ్లారు. తెలుగు అకాడమీ, ఢిల్లీలోని సాహిత్య అకాడమీ మొదలయిన సంస్థలు ఈ గ్రంథాలయాన్ని వాడుకుంటూ ఉండటం ఆంధ్రులందరికీ గర్వకారణం అంటే అతిశయోక్తి కాదు.

పేటపాలెం ప్రజలు దీనిని ఎంతో అభిమానంతో నిర్వహిస్తున్నారు. దాని నిర్వహణలో లోపం లేకుండా జరుపుకు వస్తున్నారు వారు.

—సి. హెచ్. రామారావు.

భక్తిరంజని

మూడు కోరికలు

తరువాత రామానుజుడు యామునాచార్యుల మృతదేహాన్ని పరిశీలనగా చూడగా, ఆయన చేతివేళ్ళు మూడు ముడవబడి ఉన్నాయి.

'యామునాచార్యులు మూడువేళ్ళు ముడవడానికి కారణం యేమిటి? ఆఖరు సమయంలో అయన మీకేమైనా చెప్పారా?' అని రామానుజుడు, అక్కడ ఉన్న యామునాచార్యుల శిష్యులను ప్రశ్నించాడు.

'మాకేమీ తెలియదు' అని వారు జవాబు యిచ్చారు.

అప్పుడు రామానుజుడే తన జ్ఞానదృష్టి చేత యామునాచార్యుల అభిప్రాయాలను తెల్సుకొన్నాడు.

'వైష్ణవ మత ప్రచారం నేను చేస్తాను. కర్తృత్వం భక్తులకంటే శరణాగతి ముఖ్యమని బోధిస్తాను' అని రామానుజుడు అనగానే యామునాచార్యుల యొక్క ముడిచినవేలు ఒకటి తెరుచుకుంది,

'బ్రహ్మసూత్రాలకు భాష్యం వ్రాసి వాటిని స్థిరంగా నిలుపుతాను' అని రామానుజుడు అనగానే యింకొకవేలు తెరుచుకుంది.

'శ్రీ విష్ణుపురాణమను చేసిన పరాశరుల పేరును, సకలవేదాలను ద్రావిడంగా చేసిన నమ్మాళ్వార్ల పేరును, నిలచేలాగున చేస్తాను' రామానుజుడు అనగానే యామునాచార్యుల మూడవవేలు కూడా సరిగ్గా వచ్చింది.

అప్పుడు అక్కడ ఉన్నవారందరూ రామానుజుడే 'విశిష్టాద్వైత మత చక్రవర్తి' అని అతన్ని కొనియాడారు.

రామానుజాచార్యులు తరువాత క్రమంగా తన వతిజ్ఞలను నెరవేర్చి యామునాచార్యుల మూడు కోరికలను తీర్చారు.

—మహేష్

అమృత తుంధ సాహిత్యం

—ఖుషిరాజు

ఇందులో అందరూ రచయితలూకాదు. రచయితలూ కాదు. సభలకి వచ్చేవాళ్లకి కైత్వే కన్పిస్తనుంది. ఆ కన్ఫెషన్ మీద ఒకసారి ఊరు చూసి పోదామని, సొంత పనులు చక్కబెట్టుకు పోదామని, బాకీలు వసూలు చేసుకుపోదామని వచ్చిన బాపతు చాలామంది ఉన్నారు. ఏదైనా వుండనివ్వండి. ఇలాంటి మహాసభలకు వెళ్లటం ఇదే నాకు ప్రారంభం కనక— ఇదే నాకు గొప్ప.

ఈ మూడురోజులూ మహామహులంతా ప్రసంగిస్తారుట. ఆ ప్రసంగాలన్నీ తక్కినవారు చెవికోసుకు వినాలి. వినే తీరాలి. ఉత్తనే వినటమేకాదు. వినటానికి విసుగుపుడితే కాస్సేపు తిరగెయ్యటానికి మరికొంత సాహిత్యం కూడా ఇచ్చారు. అందులో గత సభల తాలూకు నివేదిక, ఆంధ్రప్రదేశ్‌ను గురించిన ప్రత్యేక సంచికలు, ముఖ్యనగరం టూరిస్టు గైడూ వగైరా ఉన్నాయి.

పోతే— ఇక చర్చలు— సారాంశాలూ: ఇంగ్లీషు వంటి అన్యభాషా పదాల్ని తుదా తదంగా వాడుకోవటమా?— లేదా వాటి తర్జుమాతో కుస్తీ పట్టటమా?—అని. ఉన్నవళంగా వాడుకుంటేనే బాగుంటుందని ఒక సూచన. బాగుబాగని ఒకరూ, సరయిన పదాలు దొరక్కపోతాయా? మరికొంత కాలం వేచి వుందామని మరొకరు.

గ్రాంథికాన్ని మాత్రం మనం వదిలిపెట్టరాదని ఒకరు గట్టిగా వాదిస్తే, శ్రోతల కరతాళధ్వనులు చేశారు. మరొకరు వాదాన్ని ఖండించగా దానికి చప్పట్లే. సమస్య మళ్లా మొదటికే వచ్చి యథాస్థానంలో కూచుంది. ఇంతకీ— సభాసదులు చప్పట్లు కొట్టింది గ్రాంథికం కావాలన్న ఆమోదంతో కాదు. వక్త బ్రహ్మాండంగా మాటాడారన్న మోదంతో.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఒకానొక వ్యక్తి రజతోత్సవం చేసేసుకుని సాహిత్య గౌరవం సంపాదించుకుంది. అయితే— ఆ వ్యక్తి ఇప్పుడు నడుస్తూందాండీ? అని ఒకరు ప్రశ్నించేసరికి జవాబుగా అందరూ మొహమొహాలు చూసుకున్నారు.

* *

మొత్తంమీద— మహాసభలు బాగానే జరిగాయని కొందరు, ఏదో జరిగాయంటే జరిగాయని పెదవి విరుస్తూ మరికొందరు, అసలు సభల కంటె చిల్లరగోష్ఠులే రక్తి కట్టాయని ఇంకొందరు, తిరపతి సభలే నయమని ఒకరంటే తిరపతి సభల కంటె ఇవేనయమని మరొకరు— అని అనుకుంటూ వుండగా నా కర్తవ్యం అప్పటికి గుర్తొచ్చింది. నా ఉపన్యాసం సంగతి జ్ఞాపకం వచ్చింది.

గబగబ వేదిక మీదికి వెళ్లి మధ్యకూచున్న ఒకరికి వీటీ ఒకటి అందజేశా ఆ వీటీ అలా చేతులు మారుతూ వెళ్లిపోయింది.

నేను మాటాడుదామనుకున్న అంశాలు నాలుగూ మరొక్కమారు చూసుకున్నా. పైకులో రాసున్న పిలుపు కోసం ఎదురు చూస్తున్నా. చెవులు రిక్కించి మరీటే వింటున్నా.

నిర్వాహకులు లేచారు. ఇలా అన్నారు:

(మిగతా 8 వ కాలంలో)

పుణ్యకాలం:

మంత్రి పదవి సంపాదించటానికి ప్రచారం ముఖ్యసాధనం. ఆ ప్రచారం కోసం ఏర్పడిన హంగే మహాసభ. ఒక్క మంత్రి పదవికేకాదు: వలుగురినీ ఆకర్షించే ఏస్థానం కావాలన్నా, కాస్తోకూస్తో హంగామా చెయ్యాల్సిందే. తప్పనిసరి.

అయితే— వా గొప్ప పుస్తకం గురించి నేనేటువంటి హంగామాగాని నేనై చెయ్యాల్సిన అవసరం రాలే. కారణం? అప్పటికే—

నాగ్రంథ రచనాకాలం నాటికే ఆంధ్ర రాజధాని హైద్రాబాదులో కావలిసినంత హడావుడిగా ఉంది. అఖిలభారత తెలుగు రచయితల మహాసభలుట. మూడోజులుట. ముమ్మరంగా జరుగుతాయిట. నాలాంటి వాడికి ఇంకాకంటె మంచి తరుణం మరెప్పుడు దొరుకుతుంది గనక?—

ఆ అశేషజనాన్ని చూసేసరికి ఇదేం, జాతర?— అనిపించింది. నే మనవస్సించబోయే ఆ మధురక్షణాల్లో ఇందరి కళ్లూ నా మీదనే వుంటాయా? అని క్షణం సేపు చిత్రపోయా. విజానికి ఏ ఎలక్షన్ మీటింగూ కూడా ఇంత సందడిగా జరగదు.

ఆ సమయంలో అక్కడ వాళ్ళనిపించిన ప్రతిపురుషుడూ ఒక రచయితగా, ప్రతి మహిళా ఒక రచయిత్రిగా నాకు సాక్షాత్కరించారు. పక్కనున్న వాళ్లని పలకరించి ఆ పచ్చరోగావిడేనా రంగనాయకమ్మా? ఊదా చీర కట్టింది, కవులల్యాదేనేనా? పర్సు పట్టుకున్నావిడేనా రామలక్ష్మి? ఈయన చందూరా? ఆయన విశ్వం, ఈయన దాశరథి, ఆ పక్కనే పలకరిస్తున్న గెడ్డం ఆరుద్ర, కదూ? అంటూ కుతూహలం కొద్దీ ప్రశ్నలు వేస్తే, వా అమాయికతకు వాళ్ళు నవ్వుకున్నారు. మరొకరన్నారు కదా, మేష్టారూ! కాలం చేసి వుందామని మరొకరు.

అమృత తుంధ సాహిత్యం

—ఖుషిరాజు

భక్తిరంజని

మూడు కోరికలు

తరువాత రామానుజుడు యామునాచార్యుల మృతదేహాన్ని పరిశీలనగా చూడగా, ఆయన చేతివేళ్ళు మూడు ముడవబడి ఉన్నాయి.

'యామునాచార్యులు మూడువేళ్ళు ముడవడానికి కారణం యేమిటి? ఆఖరు సమయంలో అయన మీకేమైనా చెప్పారా?' అని రామానుజుడు, అక్కడ ఉన్న యామునాచార్యుల శిష్యులను ప్రశ్నించాడు.

'మాకేమీ తెలియదు' అని వారు జవాబు యిచ్చారు.

అప్పుడు రామానుజుడే తన జ్ఞానదృష్టి చేత యామునాచార్యుల అభిప్రాయాలను తెల్సు

మల్కీ నిబంధనలు

రాష్ట్ర విచ్ఛిత్తికి దారితీసే ప్రమాదం

హైదరాబాదు, అక్టోబరు 17 : ముల్కీ నిబంధనల అమలు తప్పక రాష్ట్ర విచ్ఛిత్తికి దారి తీస్తుందని శాసనమండలి సభ్యులు శ్రీ ఎన్. టి. పి. కూర్మాచార్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమైక్య రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నవారు మనం వహించడం మరీ ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి దృక్పథం పాక్షికంగా ఉన్నదని, తమ ప్రాంతం వారికి అన్యాయం జరిగిందని బహుశ ఆయన నంతో షంగా ఉండవచ్చునని కూడా పేర్కొన్నారు.

మొత్తం రాష్ట్రానికి హైదరాబాద్‌ను ముఖ్య పట్టణంగా ఏర్పాటు చేసినపుడు ఆంధ్ర ప్రాంతం వారికి ఉద్యోగావకాశాలను, విద్యావకాశాలను అక్కడ లేకుండా చేయడం సముచితంగా లేదన్నారు. 1969 నుండి ఆంధ్ర ప్రాంతంవారు అనేక అవహేళనలకు,యిబ్బందులకు గురవుతూ వస్తున్నారు.

శాసనసభ సమావేశాలను ఏర్పాటు చేసి సమస్యను చర్చించి పరిష్కారం కనుగొనవలందిగా ముఖ్యమంత్రికి శ్రీ కూర్మాచార్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

హైదరాబాద్‌లో పనిచేసే ఆంధ్రప్రాంతంవారి సర్వీసులకు, అధికారులకు రక్షణ కల్పించాలి. లేదా రాష్ట్రాన్ని విభజించాలి.

కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి ముఖ్యమంత్రి పరిష్కార మార్గాన్ని కనుగొన గలరన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

రాష్ట్రపతి ఆర్డినెన్సు

విజయవాడ, అక్టోబరు 17 : రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగాలని 1956 పెద్ద మనుషుల ఒప్పందాన్ని అనుసరించి ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల వారికి 2:1 నిష్పత్తి ప్రకారం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేస్తూ రాష్ట్రపతి తక్షణమే ఆర్డినెన్సు జారీ చేయాలని భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరింది.

నాయకుల సంకుచిత విధానాలు

తెనాలి, అక్టోబరు 17 : ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుపై వ్యాఖ్యానిస్తూ ఈనాటి ఆంధ్రులపరిస్థితికి నాయకుల సంకుచిత విధానాలే కారణమని తెనాలి పట్టణ కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ కోగంటి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు.

తమ ఆంధ్రజాతి భవిష్యత్తు విషయం నాయకులు ఆలోచించినట్టు లేదన్నారు.

రాజధాని పేరుతో తెలంగాణాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పరచిన పరిశ్రమలలో మనకు ఉద్యోగాలు లభించే పరిస్థితి ఉండదని, గుంటూరు—విజయవాడ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పలేదని శ్రీ హనుమంతరావు సూచించారు.

ముల్కీ నిబంధనల అమలువల్ల జరిగే అన్యాయాన్ని ఎదుర్కొనాలన్నారు.

పార్లమెంటు ఆర్డినెన్సు

విజయవాడ, అక్టోబరు 17 : ముల్కీ నిబంధనల అమలువల్ల సమత్పన్నమయే సమస్య పరిష్కారం పార్లమెంటు ఆర్డినెన్స్ ద్వారా చేయవలసిన బాధ్యత రాష్ట్ర శాసన సభ్యులు మంత్రులపైన ఉన్నదని భారతసేవక్ సమాజ్ అధ్యక్షులు శ్రీ సుంకరకనకరావు పేర్కొన్నారు.

ముల్కీ నిబంధనల అమలువల్ల ఆంధ్ర తెలంగాణా సమస్యలు తలఎత్తగలవన్నారు.

పరిస్థితిని అధిగమించి రాష్ట్ర సమైక్యత పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మంత్రులు సత్వర పరిష్కారం కనుగొనాలన్నారు.

నలుగురు స్త్రీల, నలుగురు పిల్లల దారుణహత్య

ఆగ్రా, అక్టోబరు 17 : ఎటా జిల్లాకు చెందిన సరాయ్ అగత్ గ్రామంలో రెండు రోజుల క్రితం సాయుధబందిపోట్లు నలుగురు స్త్రీలను, ముగ్గురు పిల్లలను దారుణంగా హత్యచేసినట్లు తెలియ వచ్చింది.

మగవారు లేని సమయంలో సుమారు 12 మంది బందిపోట్లు ఒక ఇంటిమీద దాడిజరిపి, దాదాపు రు. 25800లు విలువ చేసే నగలు దోచుకున్నారు.

గతవారం ఒకరోజురాత్రి సేవకాసగ్గ గ్రామంలో బందిపోటుదొంగలు ఒక గ్రామీణుని, అతని భార్యను, ముగ్గురు కుమార్తెలను హత్యచేశారు. ఎటా పట్టణంలో ఐదు ఇళ్ళు దోచుకున్నారు.

వాగామునకు ముందు — వెనుక

పురుషత్వంతక్కువ, అవర కాలమందు అసంతృప్తి, శుక్ల స్వల్పము, రాల బలహీనత ఇటువంటి అన్ని గుణములు కలవారు మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతంచేసి కొనుటకు సెక్స్‌స్పెషలిస్ట్ డాక్టర్స్ చౌదరీలను సంప్రదించి వారి చికిత్స పొందండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ,

డిస్ట్రిక్ పంచాయితీ ఆఫీసు ఎదుట, 43/114, నరసింగరావుపేట, కర్నూలుఅండ్ ఫర్నీచర్ షాప్ ప్రక్కన, లాడ్జింగ్ రోడ్ నెల్లూరు

చర్మ వ్యాధులు — అతిమాత్ర వ్యాధి

అన్ని రకాల చర్మ వ్యాధులకు—ఎగ్జిమా,చర్మం చిట్లుట రసికారుట స్పోరిసిస్ పుర్రుజ్జానం లేకపోవుట వ్యవధిఎలుకొత్తుత నివారణనిస్తుంది. మూత్రవ్యాధి : దీర్ఘకాలంగా యీ వ్యాధితో బాధపడువారు మా మందు లమితి, స్వస్థత పొందవచ్చును. మూడు నెలలో శాశ్వత నివారణ పొందవచ్చును. మా స్పెషిషియన్‌ను ఈక్రింది కేంద్రములలో సంప్రదించుకుని మందులు తీసుకొనవచ్చును. 30 దినములు కోర్సు అవుషధము రు. 75/—

సందర్శించవలసినవారు ప్రతిదినం ఉ.9 నుండి మ. 12 & మ.2 నుండి సా: 5 వరకు.

19అక్టోబరు—గుంటూరు,ఉడిపి శ్రీకృష్ణ భవన్

20అక్టోబరు—చీరాల- జీవన్ లాడ్జి.

21అక్టోబరు — ఒంగోలు —హోటల్ అభిలాష్.

22అక్టోబరు— నెల్లూరు—కోమలాడ్జి

23అక్టోబరు—తిరుపతి- హోటల్ భీమాస్.

ANANDA VAIDYASALAI
PALANI Tamil nadu

చలనచిత్ర వార్తలు

దేవి లలితాంబ

ధర్మపాల మహారాజు వద్ద పనిచేసే మంత్రి మల్లయ్యనకు ఇద్దరు కుమార్తెలు. మల్లయ్య మరణానంతరం అతని భార్య శాంతమ్మ, ఇద్దరు కూతుళ్లని పెంచి, పెద్ద చేసింది. పెద్దకూతురు లలితాంబ. రెండవ కూతురు వాగాంబ. లలితాంబ చాలా అల్లరి పిల్ల. ఎవ్వరినీ లెక్క చేయదు. అయినా యెవ్వరూ యేం చేసినా వ్యాయం కోసమే చేస్తుంది. అన్నయ్యాన్ని అతి సాహసంతో యెదిరిస్తుంది.

ఒకసారి ధర్మపాలుని తమ్ముడైన కంపలుడు ఒక ఆమాయక రాజైన ఆమ్మాయిని బంధించి బలవంతంగా ఆమెను అనుభవించాలని ప్రయత్నిస్తూ ఉండగా లలితాంబ అక్కడికి వచ్చింది. అక్రమాన్ని సహించలేని లలితాంబ ఆ ఘోరాన్ని చూసి ఉగ్రురాలై పోయింది. కంపలుడికి గట్టిగా బుద్ధి చెప్పి ఆ అబలను రక్షించింది లలితాంబ. దాంతో కంపలుడు లలితాంబపై పగబట్టి యెలాగైనా ఆమెనే పెళ్లాడి ఆమెపై కక్షసాధించాలని పన్నాగాలు ప్రారంభించేడు. అసక్తికరమైన యీ సన్నివేశం ఆశోక్ బ్రదర్సు సమర్పించు లలితా మూవీస్ వారి "దేవి లలితాంబ" చిత్రంలోనిది. కథ రాజులకూ, నాటకైనా 'స్త్రీ' అబల కాదని, పట్టుదల దీక్షలతో ఎటువంటి అసాధ్యమైనా సాధించగల సమర్థవంతురాలు అనే నిత్య సత్యాన్ని రుజువు చేసే చిత్రం ఇది. రుక్మిణమ్మ, వీరగా ఆంధ్రుల హృదయాలలో స్థిరముద్రవేసిన అందాల నటి కె. ఆర్. విజయ లలితాంబగా అపూర్వనటన ప్రదర్శించిందని అంటున్నారు. సముద్రాల జూనియర్ మాటలు, జి. కె. వెంకటేష్ సంగీతం సమకూరుతున్న యీ చిత్రంలో కె. ఆర్. విజయతోపాటు రుంబా చంద్రమోహన్, రాజబాబు, బాబ్జీ, విజయచంద్రు, అల్లు రామలింగయ్య, భీమేశ్వరరావు, సత్యనారాయణ, ముక్కామల, ఎ. యాదేవి, హేమలత, నళినీకాంత్ మున్నగువారు నటిస్తున్నారు. ఆర్. యస్. వేలుమణి దర్శకత్వంలో సర్వాంగసుందరం అఖిల జన మనోరంజకంగా సరిక్రొత్త తరహాలో శరవేగంతో నిర్మించబడుతున్న "దేవి లలితాంబ" చిత్రం త్వరలో నవయుగా వారి ద్వారా విడుదల కాబోతున్నది.

రమాప్రభ

అలలు రేకెత్తించడం వీటి ముఖ్య లక్షణమని, తెలుగులో ఇటువంటి న్యూవేవ్ రావడానికి నటుడిగా తాను చేయగలిగింది ఏదైనా వుంటే తప్పక చెప్తానని అన్నారు. దాదాపు అన్ని తెలుగు చిత్రాలలో సకల సద్గుణ సంపన్నుడుగా హీరో అవుతున్నాడనీ, హీరో పాత్రలో వైరైటీ, వాస్తవికత లోపిస్తున్నాయనీ శ్రీ జాన్సన్ ప్రశ్నపై సమాధానమిస్తూ శ్రీ శోభన్‌బాబు, వైరైటీతో కూడిన పాత్రలను పోషించడానికి తాను సిద్ధమేనని అన్నాడు.

చిత్రాలలో వస్తున్న మార్పులు గురించి శ్రీమతి కృష్ణకుమారి సమాధానమిస్తూ ఎప్పుడు నూతనత్వం,శుభాలను గల చిత్రాలను బాగా ఆదరిస్తారని అన్నారు.

చిత్రాలలో అశ్లీలం, ద్వంద్వార్థం గురించి శ్రీ జాన్సన్ శ్రీ దాశరథి మాట్లాడుతూ శీలము, అశ్లీలముల మధ్య తేడా ఎలుచని తెరలాగా టిడన ఒక్కొక్క సందర్భంలో అశ్లీలమ ఉద్దేశించకపోయిన అలా ధ్వనించవచ్చునని దాశరథి అన్నారు. పాత్రోచితం కాని పదం అశ్లీలం అవడం సమంజసమేనని, పాత్రలను బట్టి అది చూసుకోవాలని జాన్సన్ అన్నారు. వర్తమాన చిత్రగాయకుడు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేడు సంగీతంలో వస్తున్న మార్పులు గురించి కొంత వివరించారు.

తొలుత కాట్రగడ్డ నరసయ్య అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైసెస్ తరపున స్వాగతం పలుకుతూ చలనచిత్ర నిర్మాత రంగంలో వస్తున్న మార్పులను పరిశీలించాలని అన్నారు. నరసయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

—శ్రీనివాస్.

'కొడుకు—కోడలు' లో అక్కినేని, వాణిశ్రీ.

"మానవుడు-దానవుడు" యూనిట్‌తో ఇష్టాగోష్ఠి

శ్రీ ప్రొడక్షన్స్ వారి 'మానవుడు దానవుడు' శత దినోత్సవం సందర్భంగా చిత్రంలోని నటీనటులు, సాంకేతిక వర్గంతో సెప్టెంబరు 30న విజయవాడలోని హోటల్ మనోరమ ఇష్టాగోష్ఠి కార్యక్రమం జరిగింది. అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైసెస్ వారు నిర్మాణ చేసిన యీ కార్యక్రమానికి చిత్ర నిర్మాత చిన్నపరెడ్డి, రచయిత మొదలకూరి జాన్సన్, దాశరథి, నటీనటులు శోభన్‌బాబు, కె. వి. చలం, కృష్ణకుమారి, బబ్బకుమారి, నేపథ్య గాయకులు పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం హాజరైనారు. పత్రికా విలేకరులు, ప్రముఖులు, ఇవుత్సాహికులు నటీనటులు పాల్గొన్న యీ కార్యక్రమం ప్రశ్నల సమాధానాల రూపంలో జరగడం ఒక ప్రత్యేకత. సెన్సార్ విషయంలోగాని, మరో విషయంలోగాని వచ్చే ఇబ్బందులను ఎదుర్కొనడానికి నిర్మాతలలో ఐకమత్యం లోపించడం ఎంతకరమని చిన్నపరెడ్డి ఒకరి ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

శోభన్‌బాబు న్యూవేవ్ చిత్రాలు గురించి చెబుతూ, ఇవి ఒక తరహా ప్రేక్షకులను ఆకర్షించి విజయవంతం అవుతున్నాయని, అలా

అమ్మచౌదరి ప్రకటన: గ్రామాధికార్ల తీవ్ర నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17: గ్రామాధికారులు చేస్తున్న సమ్మెలో అధిక సంఖ్యాక గ్రామాధికారులు పాల్గొనటం లేదని గ్రామ హెడ్‌మన్ సంఘం అని చెప్పుకొంటున్న సంస్థ అధ్యక్షుడు శ్రీ అంకమ్మచౌదరి చేసిన ప్రకటనను ఆంధ్ర గ్రామాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు శ్రీ డి. వి. సుబ్బారావు తీవ్రంగా నిరసించారు.

భూసంస్కరణలు త్వరితంగా అమలు కాకుండా నిరోధించటానికే యీ సమ్మె జరుగుతున్నదని గ్రామ హెడ్‌మన్ సంఘం అధ్యక్షుడు చేసిన ఆరోపణ పట్ల కూడ వీరు తమ ప్రకటనలో ఆశ్చర్యం వెలిబుచ్చారు.

గ్రామాధికారుల సంక్షేమాన్ని నాశనం చేయటానికే కొందరు స్వార్థపరులైన, ప్రగతి నిరోధకులైన రాజకీయ వేత్తలు కలిసి యీ గ్రామ హెడ్‌మన్‌ల సంఘాన్ని సృష్టించారు. హెడ్‌మన్‌ల సంఘం సృష్టించిన రాజకీయ వేత్తలు భూసంస్కరణలకు వ్యతిరేకులని అందరికీ తెలుసు. గ్రామాధికారుల ఉద్యమాన్ని నాశనం చేయాలని శ్రీ చౌదరి, ఆయన సహచరులు చేసిన ప్రయత్నం విసలం కావటం అందరికీ తెలిసినదే అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రామాధికారులలో ఎక్కువ మంది యీ సమ్మెలో పాల్గొనటం లేదని శ్రీ చౌదరి చేసిన ప్రకటనను వారు సవాలు చేస్తూ, వివిధ జిల్లాల కలెక్టర్లు పంపిన నివేదికలను చూస్తే గ్రామాధికారులలో అత్యధిక సంఖ్యాకులు యీ సమ్మెలో పాల్గొనటమే కాకుండా గ్రామ మునసబులలో మెజారిటీ సభ్యులు పాల్గొంటున్నట్లు తెలుస్తుంది అని వారు తమ ప్రకటనలో అన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతివిధానాలను గ్రామాధికారులు బలపరుస్తున్నారనీ వాటిని అమలు చేయటంలో తోడ్పడగలరని కూడా పై నాయకులిరువురూ తమ ప్రకటనలో హామీ యిచ్చారు.

డి. ప్రకాశరావు ప్రకటన

గ్రామాధికారుల సమ్మె యిలాగే కొనసాగితే పరిపాలనా యంత్రాంగం స్థంభించిపోతుందని, గ్రామాధికారుల సమ్మె విషయంలో ముఖ్యమంత్రి సరియైన శ్రద్ధ తీసుకోవటం లేదని శాసన సభ్యుడు శ్రీ డి. ప్రకాశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రామాధికారుల సమ్మె ఆర్థిక కోర్కెల కారణంగా జరుగుటం లేదు గాబట్టి దానిని పరిష్కరించటానికి జోక్యం చేసుకోవాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

—:o:—

సుప్రీంకోర్టు జడ్జీగా శ్రీ అలగిరిస్వామి

న్యూఢిల్లీ, అక్టోబరు 17: న్యాయమూర్తి శ్రీ అలగిరిస్వామి నేడు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ స్వీకారం చేశారు. ఆయన ఇంతవరకు గుత్త సంస్థల కమిషన్ అధ్యక్షులుగా వున్నారు. ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో జరిగిన ఈ పదవీ స్వీకరణకు సుప్రీంకోర్టు జడ్జీలు తొమ్మిదిమంది హాజరైనారు.

పశ్చిమ గోదావరిలో గ్రామోద్యోగుల గైర్ హాజరు

తణుకు, అక్టోబరు 17: పశ్చిమ గోదావరి జిల్లాలోకిని తహసీల్దార్లకు 2500 ల మంది గ్రామోద్యోగులు గ్రామ నౌకర్లు తమ విధి నిర్వహణకు హాజరు కావడం లేదని తెలియజేశారని జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ చక్రపాణి తెలియజేస్తున్నారు.

తక్కావీ బుణాలు, భూమితనఖా బ్యాంకు బుణాలకు అంతరాయం కలిగిందని రెవిన్యూ పరిపాలన విలచిపోయిందని తెలుస్తున్నది.

రామచంద్రపురం

ఈ తాలూకాలోని 74 గ్రామాలకు 74 మంది గ్రామోద్యోగులు తమ రికార్డులను తాలూకా ఆఫీసులో ఒప్పగించారని, తాలూకాలోని గ్రామోద్యోగులు, సిబ్బంది మొత్తం — 485 మందితో437మందిసమ్మెలో పాల్గొంటున్నారని సంయుక్త కార్యదర్శి భద్రరాజు సత్యనారాయణ తెలుపుతున్నారు.

అద్దంకి

ప్రకాశం జిల్లా అద్దంకి తాలూకాలో100 గ్రామాలకు 80 గ్రామాల రికార్డులు తహసీల్దారుకు ఒప్పగించబడినవని గ్రామోద్యోగులు నౌకర్లు 285 మందిలో257మంది సమ్మెలో పాల్గొంటున్నారని తాలూకా సంఘ కార్యదర్శి తెలుపుతున్నారు.

పెద్దాపురం

ఈ తాలూకాలో 88 గ్రామాలకు చెందిన 88 మంది కరణాలు, 84 గురు మున్సబులు తమ రికార్డులను తహసీల్దారుకు ఒప్పగించారు. తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ ఎర్రిడి పత్తిరాజు కార్యదర్శి నిడదవోలు చలపతిరావు గారల వాయకత్వాన ఇక్కడ గ్రామోద్యోగుల ఉద్యమం సాగుతున్నది.

భీమునిపట్నం

ఈ తాలూకాలోని 300 మంది గ్రామోద్యోగులు, తహసీల్దార్‌కు రికార్డులు ఒప్పగించి సమ్మెలో పాల్గొంటున్నారని తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. సూర్యనారాయణ తెలుపుతున్నారు.

నరసీపట్నం

విశాఖజిల్లాలోని ఈ తాలూకాలో 300 గ్రామోద్యోగులు, నౌకర్లు ఉద్యమంలో పాల్గొంటున్నారని, రికార్డులు ఒప్పగించబోతే తహసీల్దార్ తీసుకో నిరాకరించారనీ తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ రామకృష్ణ రాపు తెలియజేస్తున్నారు.

చింతపల్లి

విశాఖజిల్లా చింతపల్లి తాలూకాలో గ్రామోద్యోగులందరు సమ్మెలో పాల్గొంటున్నారని కార్యదర్శి శ్రీ విశ్వనాథం తెలుపుతున్నారు.

ఏలూరు

ఏలూరు తాలూకా గ్రామోద్యోగులు 146 మంది తమ వద్ద వున్న రికార్డులను తహసీల్దారుకు ఒప్పగించబోగా, ఆ రికార్డులు తీసుకున్నట్లు రసీదు ఇవ్వజాలమని తహసీల్దారు తెలిపారని, దానిపై గ్రామోద్యోగులు రికార్డులను తమవద్దనే భద్రం చేసుకుని సమ్మె పాగిస్తున్నారు.

360 మంది క్రైస్తవులచే హిందూధర్మ స్వీకరణ

ఆదోని, అక్టోబరు 17 : కర్నూలుజిల్లా ఆలూరుతాలూకా ఇంగళదహాల్ గ్రామంలో విశ్వహిందూపరిషత్‌వారి ఆధ్వర్యంలో 76 క్రైస్తవకుటుంబాలకు చెందిన 360 మంది తమంతతాముగా హిందూధర్మాన్ని స్వీకరించారు. పరావర్తన సంస్కారం జరిగింది.

శ్రీ శంకరానంద సరస్వతి కృష్ణరాజనగర్ మఠాధిపతులు శ్రీ హంపానందసరస్వతి, శ్రీ శివశంకరఆస్థేజీ (విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి) ఆంధ్ర ప్రదేశ్ కార్యదర్శులు శ్రీ కరెడ్ల సత్యనారాయణ, శివఫణి ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి, (శ్రీశైలం దేవస్థానం అధ్యక్షులు) ఇంగళదహాల్ గ్రామస్థులు కార్యక్రమం జయప్రదంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటయిన సభలో శ్రీ ఆస్థేజీ, శ్రీ సత్యనారాయణలు ప్రసంగించారు.

జిల్లాశాఖ ఉపాధ్యక్షులు శ్రీ హెచ్. సి. మాణిక్యరెడ్డి, ఆదోనిపట్టణశాఖ ఉపాధ్యక్షులు శ్రీ టి. జి. ఎల్. గోపాలసెట్టి ఆగంతకులకు నూతనవస్త్రములను యిచ్చారు.

పరావర్తన సంస్కారాన్ని శ్రీ మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు నిర్వహించారు.

హిందూ ధర్మంలోకి ప్రవేశించినవారికి శ్రీ స్వామి శంకరానంద రామనామాన్ని ఉపదేశించారు.

స్థానికశాఖ కార్యదర్శి శ్రీ పి ఎస్. శ్రీరాములు వందనసమర్పణ చేశారు.

శ్రీ కె. సి. హనుమంతరెడ్డి సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు.

అతివృష్టి:

పశ్చిమ గోదావరిలో 20 లక్షల ఎకరాల వరిపైరు జలమయం

ఏలూరు, అక్టోబరు 17: ఈనెలమొదటి వారంలో కురిసిన అకాల వర్షం కారణంగా పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో వరిసంట నీటిలో మునిగిపోయిందని జిల్లాకలక్టరు శ్రీ గోవిందరాజన్ ఇవ్వాట్ డ్రైనేజి పరియు ఇరిగేషన్ అధికారుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ వెల్లడించారు.

నాలుగు రోజుల్లో కురిసిన 250 మిల్లిమీటర్ల వర్షపాతం కారణంగాతాడేపల్లిగూడెం సమీపంలో గోదావరి—ఏలూరు కాల్వకు 20 అడుగుల పైగా పాడవున గండిపడిందని, మరి అనేక మురుగు నీటి కాల్వలు కూడా గండ్లు పడ్డాయనివారు అన్నారు. కోతకునచ్చి ఉన్న స్వల్పకాలిక అధిక దిగుబడి వరివంగడాలు బాగా దెబ్బతిన్నాయని, తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు, నర్సాపురం తాలూకాలు ఈ పరిస్థితికి తీవ్రంగురయినాయనికూడా వారు చెప్పారు.

జిల్లాలోని మురుగు నీటి కాల్వల పనులను సమీక్షిస్తూ శ్రీ గోవిందరాజన్ పెద్దకాలువ [illegible] రు. కోట్ల రూపాయల మేరకు ప్రణాళికలు రూపొందించ బడ్డాయన్నారు. ఈ సంవత్సరాంతానికి తమ్మిలేరు రిజర్వాయరు పూర్తి చేయబడుతుందని, దానితోపాటు ఉప్పుటేరు కూడా అభివృద్ధి పరచబడుతుందని వారు తెలిపారు. గోదావరి ఏలూరు కాలువ భవిష్యత్తులో జిల్లాలోని మారుమూల గ్రామాల్లో పంటల అభివృద్ధి నిమిత్తం రు 10 లక్షల ఖర్చుతో లోతు చేయబడుతుందని కూడా వెల్లడించారు.

—:o:—

సభలు—సమావేశాలు

విజయవాడ, అక్టోబరు 17 : విజయవాడ యిన్‌కంటాక్సు శాఖ యిన్‌స్పెక్టింగ్ అసిస్టెంటు కమిషనర్ శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం రావు(18వ తేది) లయన్స్ రూరల్‌క్లబ్ సమావేశంలో సాయంకాలం 6—30

పావురం సహాయంతో ఇళ్ళలో చోరీలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17: పూర్వకాలంలో సందేశాలు, వార్తలు పంపటానికే పావురాళ్లను తర్ఫీదు చేసేవారు. అయితే ఈ కాలంలో నేరాలు చేయటానికి అనువుగా పావురాళ్లకు తర్ఫీదు ఇస్తున్న సంగతి ఎవరికైనా తెలుసా ?

ఈ మధ్య నగరంలో 13 సంవత్సరాల బాలుడిని అధికారులు అరెస్టు చేసినప్పుడు ఈ ఉదంతం బయటపడింది.

పోలీసులు చెబుతున్న దానిని బట్టి పావురం సహాయంతో దొంగతనం చేసే ఒక కొత్త పద్ధతిని ఈ బాలుడు కనిపెట్టాడని తెలుస్తున్నది.

ఆ బాలుడు దొంగతనం చేసే పద్ధతి ఈ క్రింది విధంగా ఉన్నది:—

దొంగతనం చేయటానికి ఆ తాలుడు మొదట ఒకఇంటినిఎన్నుకుంటాడు. తెల్లవారుజామున అతడు ఆ ఇంటి దగ్గరకు వెళ్లి తన పావురాన్ని వదలితే, అది వెళ్లి ఇంట్లో దూరుతుంది. లేదా ఇంటి కప్పు మీద కూర్చుంటుంది. పావురాన్ని పట్టుకొనే నెపంతో ఆ బాలుడు ఇంట్లోకి జొరబడి చేతికి దొరికిన వస్తువులను తస్కరిస్తాడు. అతడు ఇంట్లోకి ప్రవేశించటం ఎవరైనా చూస్తే తాను పావురాన్ని పట్టుకోవటం కోసరం వచ్చానని అమాయకంగా చెబుతాడు.

పై పద్ధతిలో ఈ బాలుడు ఇసామియా బజార్, సుల్తాన్‌బజారు ప్రాంతాలలో ఇంత వరకు అయిదు దొంగతనాలు చేశాడని, వెయ్యి రూపాయల విలువగల ట్రాన్సిస్టర్‌లు, చేతి గడియారాలు మొదలైన వస్తువులు దొంగిలించాడనీ పోలీసులు చెప్పారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రాములు పర్యవేక్షణలో, చోరీ కేసులను సబ్—ఇన్‌స్పెక్టరు లక్ష్మణ్‌బీ దర్యాప్తు చేసి ఆ బాలుడిని అరెస్టు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది.

—:o:—

భోంగల్ వద్ద ప్రయాణికునిపై దౌర్జన్యం: 6 వేలు చోరీ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17 : నల్గొండ జిల్లాలో భోంగల్ వద్ద పోయిన శుక్రవారం సాయంత్రం బస్సుదిగిన ఒక ప్రయాణికుడిని కొందరు దుండగులు కొట్టి 6 వేల రూపాయలను అపహరించినట్లు యిచ్చటకు అందిన సమాచారం వలన తెలుస్తున్నది.

హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ హోమన్‌ఖాన్ అనే వ్యక్తి భోంగల్‌లో ఆర్. టి.సి. బస్సు దిగి పోతుండగా ఒక కారు వచ్చి అతడి ప్రక్కగా ఆగిందట. కారులోంచి ముగ్గురు నలుగురు వ్యక్తులు దిగి అతడిని కారులోకి లాగారు. లోపల అతడిని కొట్టి అతడివద్దగల ఆరువేల రూపాయలను అపహరించి వృతాపిపోయిన అతడిని రోడ్డు మీద పారేసి కారులో పారిపోయారట.

భోంగల్ పట్టణ పోలీసులు ఒక కేసును రిజిష్టరు చేశారు. దర్యాప్తు జరిపారు.

ది టి. బి. అసోసియేషన్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ.

23వ టి.బి. సీలు అమ్మకం ప్రచారం

క్షయ వ్యాధికి గల సాధారణ లక్షణములు, అలసట, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, దగ్గు, మరియు జ్వరము, కొన్ని సందర్భములలో కొంత ముదిరిన తరువాత నెత్తురు ఉమ్మి వేయడం కూడా వుంటుంది. ఇట్టి సమయములలో సమీపమందలి డాక్టరు వద్దకు పరీక్షకై వెళ్లండి. మానవాళిని పీడించే యీ వ్యాధిని అదుపులో పెట్టవలెనంటే ఈ ప్రచారం నందు సంఘములోని వారందరు పాల్గొని, క్షయ వ్యాధి కేసులను కనిపెట్టి అటి వారిని చికిత్సలకు మరల్చుతులను చేయుచలెను.

HELP FIGHT TB క్షయ రోగ కో దూర్ కీజియే

టి. బి. సీళ్ల కొనండి.

మా రాష్ట్ర టి. బి. సంఘము చేయు నిస్వార్థసేవయం కృషికి సహాయ పడండి. ఒక టి. బి. సీలు ఖరీదు

10 పైసలు మాత్రమే.

ఈ టి.బి సీళ్లు తమిళనాడు టిబి అసోసియేషన్,
81 మౌంట్ రోడ్, మద్రాసు 6,
వారి వద్ద,
టిబి అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
రామ్‌కోటి, హైదరాబాద్
వారివద్ద, మరియు
టిబి హాస్పిటల్స్, టిబి క్లినిక్స్
వగైరా లక్షింటివద్ద లభించును.

స్థలదాతలు : ఆంధ్రపత్రిక, మద్రాసు

నాగరికత కథ

ఆదిమానవుడు కొండ గుహలలో జీవించాడు. తాను అక్కడ జీవించినట్టు మనకి తెలియజెప్పేందుకు చిందరవందర చిత్రాలని వదిలి పెట్టాడు. అతడువాత నిర్మించడమెలాగో నేర్చుకున్నాడు. లోపరహితమైన నిర్మాణ సామగ్రికోసం అతని అన్వేషణ ప్రారంభమైంది. శతాబ్దాల యాత్రలో అతడు, మట్టి, గడ్డి, రాళ్ళు, వెదురు వుపయోగించాడు. మంచి నిర్మాణ సామగ్రి కోసం వెదుకుతూనే వచ్చాడు. తివరికి అటువంటి ఉత్తమ నిర్మాణ సామగ్రి అతనికి దొరికింది. ఈనాడు అతడు, రాక్‌ఫోర్ట్ బ్రాండ్ దాల్మియా సిమెంట్ నిరంతర శక్తితో నిర్మాణ కృషి సాగిస్తున్నాడు.

రాక్‌ఫోర్ట్
బ్రాండ్
దాల్మియా సిమెంట్
దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీస్ & వర్క్స్: దాల్మియాపురం, తమిళనాడు
హెడ్. ఒ.: 4, సిందియా హౌస్, న్యూఢిల్లీ-1

శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం (REGD.)

పిఠాపురం (ఆంధ్ర) ఫోన్: 60

ఆయుర్వేదములో గొప్ప పరిశోధన పరిశోధకులు — వైద్య మార్తండ

పాలంకి వెంకట సూర్యనారాయణమూర్తి

నేటివరకు అసాధ్యములు మన్నవి అనేక కఠిన వ్యాధులకు చికిత్స చేయుదురు. ఎట్టి వ్యాధులతో బాధపడుచున్న

జాతీయ విద్యా మహాసభ సిఫార్సు:

సాంఘిక ప్రయోజనంతో కూడిన విద్యావిధానం ఆవశ్యకత

సేవాగ్రాం, అక్టోబరు 17 : సాంఘిక ప్రయోజనం కలిగించి ఉత్పాదక కార్యకలాపాలకు దోహదం చేసే విధంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతికి సంబంధం ఉండే విధంగా అన్ని స్థాయిలలో విద్యా విధానం రూపొందాలని ఇక్కడ మూడు రోజులపాటు జరిగిన జాతీయ విద్యామహాసభ సూచించింది.

విద్యా విస్తరణ సందర్భంలో ప్రమాణాలు దెబ్బతినకుండా చూడాలని కూడా అభిప్రాయపడింది.

ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు అధ్యయన తరగతులు కూడా ప్రాథమిక విలువలకు ప్రాముఖ్యత నివ్వాలి. అవి: మొదటిది స్వావలంబనం, ఆత్మ విశ్వాసం, పనిపట్ల గౌరవం, విద్యా కార్యక్రమంలో అంతర్భాగం కావాలి.

రెండవది జాతీయ భావం. సాంఘిక బాధ్యత. విద్యార్థులు, అధ్యాపకులు అర్థవంతమైన సమాజసేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి.

మూడవది నైతిక విలువలను విద్యార్థులలో ప్రోదికొల్పడం. అన్ని మతాల సమైక్యభావాన్ని సక్రమంగా అవగాహన చేసుకున్నట్టు చేయడం. నైపుణ్యాలకు విద్యా విధానంలో ప్రాముఖ్యత నివ్వాలని ఈ మహాసభ పేర్కొన్నది.

అక్టోబరు 14న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేసిన ఈ మహాసభ రాష్ట్రాలు తమ విద్యా విధానాలు రూపొందించుకోవాలన్న ఏకాభిప్రాయంతో కూడిన ఒక ప్రకటనను ఆమోదించింది. మహాసభ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ సమర్పించిన ముసాయిదా పత్రంలో సూచించిన అభిప్రాయాలనే ఈ ప్రకటన పునరుద్ఘాటించింది.

సమావేశం చివరి రోజున మాత్రం గుజరాత్ విద్యామంత్రి శ్రీ గోవర్ధన్‌దాస్ బోక్ డాక్టర్ సుశీలానయ్యర్‌కు విద్యాసంస్థల వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం సమస్యపై కొంత వాగ్వివాదం జరిగింది.

రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో విద్యాసంస్థలలో ప్రభుత్వం జోక్యం అధికంగా ఉన్నదని డాక్టర్ నయ్యర్ పేర్కొనగా, శ్రీ బోక్‌వాలా దానిని ఖండించారు.

సెకండరీ, విశ్వవిద్యాలయ దశలలో ఆర్థిక, రాజకీయ, సాంఘిక, తత్వశాస్త్రాలవంటి వాటి బోధనలో గాంధేయ భావాల ఆధ్యయనాన్ని ప్రవేశపెట్టాలని ఈ మహాసభ అభిప్రాయపడింది. ప్రాథమిక, సెకండరీ స్థాయిలో 'బేసిక్ విద్యకు'' ప్రాముఖ్య మివ్వాలని కూడా సూచించింది.

వచ్చే సంవత్సరాల సెకండరీ విద్య అనంతరం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పొంది, జీవితంలో స్థిరపడేందుకు వీలుగా రెండేళ్లు వృత్తి విద్యాకోర్సులు అధికంగా వుండాలని కూడా సూచించింది.

వివిధ ప్రభుత్వ శాఖలు తమ అవసరాలకు అనుగుణంగా తమ స్వంత డిప్లొమా తరగతులు ప్రవేశపెట్టాలని పేర్కొన్నది. హయ్యర్ సెకండరీ దశ అనంతరం విశ్వ విద్యాలయంలో మొదటి డిగ్రీ కోర్సు మూడేండ్లు వుండాలని సూచించింది.

విజయవాడ, గుంటూరు, తెనాలి, ప్రాంతంలోని చక్కెర వ్యాధిగ్రస్తులకు (డయాబిటిస్) ఆఖరి అవకాశం శ్రీ ఎస్ ఎం. కాది కాంపు వివరాలు

విజయవాడ: 20—10—72శుక్రవారం రాత్రి7గం.వరకు గవర్నరుపేట మోడరన్ కేఫ్.
గుంటూరు: 21,శనివారం ఉ 9గం.నుండి 23 సోమవారం సా. 7గం, వరకు హోటల్ శంకర్, 3వలైను, బ్రాడిపేట.
తెనాలి: 24 మంగళవారం ఉ. 9గం. నుండి రేణుక లాడ్జింగ్, కన్యకా పరమేశ్వరి గుడికెదురుగా, బోసు రోడ్,
శ్రీ ఎస్. ఎం. కాది వంశపారంపర్య గన్నున్న మహత్తర విధానము తో రోగగ్రస్తులు నూతన జీవితమును పొందండి. అన్నం, పంచదార నిషేధం లేదు.
సంప్రదించు వేళలు:— ఉ. 9నుండి మ. 1గం సా 4 నుండి రా. 7 గం. వరకు
ఎస్. ఎస్ పాషా, మేనేజరు

నేడే ప్రారంభం!
విజయవాడ ఆటో సర్వీస్‌వారి
సర్వీసింగ్ స్టేషన్
(రామగోపాలచారిరోడ్, అప్సరథియేటర్ దగ్గర)
మోటార్ సైకిల్స్, స్కూటర్స్ మరియు ఆటోరిక్షాల యజమానులకు గొప్ప సదవకాశం! తప్పక దయచేయండి!
అధునాతనమైన పెయింటింగ్ సెక్షన్ త్వరలో ప్రారంభం!

ఏలూరు ప్రాంత వాసులకు
గొప్ప అవకాశం!
రేపటినుండి ప్రారంభం!
గొప్ప తగ్గింపు ధరలు
* చీరెలు
* షర్టింగులు, మరియు
* సూటింగుల మీద
25% తగ్గింపు
వెయిన్ బజారు,
ఏలూరు
ధన్‌రూప్స్, బొంబాయి, సికింద్రాబాద్

సినిమా ప్రకటనలు — తప్పక చూడండి

13 వ రోజు
కృష్ణ సమర్పించు
జయప్రద నిర్మించు
పండంటి కాపురం
దర్శకత్వం: జి. హనుమంతరావు
సంగీతం: సత్యం
ఈస్టమన్ కలర్
ప్రసాద్ ఫిల్మ్స్

118 వ రోజు
శ్రీమతి హీరా
మానవుడు - దానవుడు
శోభన్‌బాబు, శారద.







బొంబాయిలో మహిళల సహకార బ్యాంకు

బొంబాయి, అక్టోబరు 17: మహిళలు నిర్వహించే ఇందిరా సహకార బ్యాంకుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ బ్యాంకులో మూడు వేలమంది సభ్యులు ఉన్నారు. రు. 3.25 లక్షలు వాటాధనం ఉంది.

ఈ బ్యాంకులో కేవలం మహిళలు మాత్రమే వాటాదారులని అధ్యక్షురాలు శ్రీమతి శానివంటిల్ చెప్పారు. అయితే పురుషులు డిపాజిట్ చేయడాన్ని ఖాతాల ప్రారంభించడాన్ని అనుమతిస్తారు.

ఆంధ్రప్రదేశ్ మాస్టర్ వీవర్స్ సంఘ సభ

విజయవాడ, అక్టోబరు 17 : చేనేత వారికి కనీస వేతనాలు అమలు గురించి చర్చించడానికి ఈ నెల 19వ హైదరాబాద్‌లో కార్మిక మంత్రి, చేనేత మంత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడానికి రమ్మని ఆంధ్రప్రదేశ్ మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ (గుంటూరు) వారికి ఆహ్వానాలు పంపారు. ఆ సందర్భంలో ఈ సంఘ సమావేశాన్ని ఆరోజు ఉదయం 9గం.లకు మైసూరు కేఫ్‌లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలని కోరుతూ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. రామన్న ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

పంజాబ్‌లో విద్యార్థుల ఆందోళన విరమణ

చండీగర్, అక్టోబరు 17 : మోగా (పంజాబ్‌లో పట్టణం)విద్యార్థుల కార్యాచరణకమిటీ నాయకీ, పంజాబు ప్రభుత్వానికీ మధ్య కుదిరిన ఒప్పందం ఫలితంగా, అక్టోబరు 5న మోగాలో పోలీసు కాల్పులు కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించబడిన విద్యార్థుల ఆందోళన నిన్న ఉపసంహరించబడింది.

నిన్న సాయంత్రం, ఆదరాబాదరా ఏర్పాటు చేయబడిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ హంసరాజశర్మ, ఫరీద్‌కోట జిల్లా డెప్టీ కమిషనర్‌ను, ఎస్. పి, డి. ఎస్. పి.లను ముగ్గుర్నీ బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ప్రకటన చేశారు.

ఆందోళన సందర్భంగా గృహదహనాలు, హింసా ప్రజ్వలనం, దవుర్జన్యకాండ చెలరేగినై. ఆందోళన సందర్భంలో అరెస్టు చేయబడిన అందరు విద్యార్థులను విడుదల చెయ్యాలని నిర్ణయించారు. ఏ విద్యార్థులపైనగానీ, అరెస్టు వారంట్లు ఉంటే ఉపసంహరించుకొని పోలీస్ కాల్పుల విచారణకు నియమించబడ్డ ఏకసభ్య న్యాయ దర్యాప్తు కమిషన్ ఎదుట తమ కేసుల వాదనకై విద్యార్థులకు ఉచితంగా న్యాయవాదుల సలహాసహాయాలను లభింప చేస్తారు. గాయపడినవారికి వైద్య సహాయం అందజేస్తారు.

పంజాబులో నిన్న ప్రశాంతత నెలకొన్నట్లు తెలియ వచ్చింది.

అమృతసర్ జిల్లాలోని ఖదూర్‌సాహెబ్‌లో మాత్రం, ఒక సబ్—పోస్టు ఆఫీసుకు నిప్పంటించే ప్రయత్నం జరిగిందిగాని, నేరమేమీ లేదు. మొత్తం అరెస్టులు 374 మందివిద్యార్థులతో సహా దాదాపు 850 దాకా పెరిగింది.

గ్రామోద్యోగులు:

కోర్కెలు పరిష్కారం అయేవరకు ఉద్యమం

పత్తిపాడు, అక్టోబరు 17: గ్రామోద్యోగుల కోర్కెల నన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం వారు పరిష్కరించేవరకు దస్త్రాలు అప్పగింత ఉద్యమం ఉపసంహరించుకునేది లేదని తూర్పు గోదావరి జిల్లా గ్రామోద్యోగుల సంఘం వారు ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

కోర్కెల పరిష్కారం జరిగే వరకు ఉద్యమం విస్తరింప జేస్తారు.

తూర్పుగోదావరి జిల్లా గ్రామోద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ వి. రామకృష్ణమూర్తి సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వి. రత్నం ప్రసంగించారు. రెండు వందల మంది గ్రామోద్యోగులు సమావేశానికి హాజరయారు.

పెద్దాపురం తాలూకాలో 88 గ్రామాల గ్రామోద్యోగులు ఉద్యమంలో పాల్గొన్నారు.

పత్తిపాడు తాలూకా 133 గ్రామాలకు 127, రాజమండ్రి తాలూకా 85 గ్రామాలకు 65 గ్రామాల గ్రామోద్యోగులు ఉద్యమంలో పాల్గొన్నారు.

ఆరోగ్యంగా వుండేందుకుమార్గదర్శకులు
డా. రాయ్
Govt. Regd
సెక్స్ స్పెషలిస్ట్
(గవర్నమెంట్ లైసెన్సుదారులు) నిపుణులు సంప్రదించువేళలు: ఉ.8—1, సా. 4—9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్‌టాకీస్‌ఎదుట, విజయవాడ—3
ఫోన్: 74658

ఆహ్వానము
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూన్—మార్ ఫిలిప్ యుంజన్ కంపెనీ లిమిటెడ్, జపాను వారి సహకారముతో తయారు చేయబడుచున్న
మయూర్ యూన్—మార్
ఫిలిప్ టిల్లర్లకు (మరవాగలి) మమ్ములను డిస్ట్రిబ్యూటర్స్‌గా నియమించినారని తెలుపుటకు సంతసించు చున్నాము.
ప్రయోగాత్మకంగా "యూన్ మార్" టిల్లర్‌ను 20-10-72 శుక్రవారం మధ్యాహ్నం 1-30 గంటల మధ్య దమ్ము, దుక్కిదున్నుట, పెద్దరైలే స్టేషన్ ప్రక్క, పి.వి. రోడ్డు, భీమవరంనందు చూపబడును.
ఈ సదవకాశమును భీమవరం తాలూకామరియు పరిసర ప్రాంత రైతు సోదరులందరు వినియోగించ కోనగోరుచున్నాము.
పద్మజాకమ్మర్షియల్ కార్పొరేషన్
(H.O.) లబ్బీపేట - బందరు రోడ్ - విజయవాడ-10
బ్రాంచీలు: వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, గుంటూరు.

సుస్వాగతము


శ్రీ వి. వి. డి. నిత్యానందం

శ్రీమతి కమలం నిత్యానందం

శ్రీ వి. వి. డి. నిత్యానందం (పార్టనర్ వి. వి. డి. సన్స్, టూటికోరిన్, శుద్ధిచేసిన వి వి డి కొబ్బరినూనె, శ్రేష్టమైన ఉప్పు తయారిదార్లు) మరియు వారి సతీమణి శ్రీమతి కమలం నిత్యానందం గార్లు తమ అమెరికా పర్యటన కార్యక్రమం ఐదు ప్రదంగా ముగించుకుని వస్తున్న సందర్భంలో వారికి మాప్రదయపూర్వక స్వాగతం.
ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ, ట్యూటికోరిన్,
లైన్స్ క్లబ్ ఆఫ్ ట్యూటికోరిన్,
ఫ్రెండ్స్ క్లబ్, ట్యూటికోరిన్,
ట్యూటికోరిన్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు అసోసియేషన్.

బెంగాలీలపై జరుగుతున్న ఘోర కృత్యాల సమాచారం అణిచివేత

అస్సాం ప్రభుత్వంమీద అల్పసంఖ్యాకవర్గాల హక్కుల సంఘం ఆరోపణ

షిల్లాంగ్, అక్టోబరు 17 : భాషా సమస్యను పురస్కరించుకుని బ్రహ్మపుత్ర లోయలోని జిల్లాలలో ప్రస్తుతం కొనసాగుతున్న అల్లర్ల సందర్భంగా జరుగుతున్న ఘోరాలకు సంబంధించిన వార్తలను బయటకు రానివ్వకుండా అస్సాం ప్రభుత్వం అణచివేస్తున్నదని భాషాల్పసంఖ్యాకవర్గాల హక్కుల సంఘం నిన్న ఆరోపించింది.

వార్తలను యిలా అణచివేయడాన్ని గర్హిస్తూ, దేశంనుంచి భాషా దురభిమాన బెడదను" నిర్మూలించేందుకు "నిజమైన వార్తలను" ప్రచురించడంలో తోడ్పడవలసిందని ఈ సంఘం జాతీయ వార్తాపత్రికలకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన చేసింది.

"అస్సాంలోని బ్రహ్మపుత్ర లోయలో భారీ సంఖ్యలో ఉన్న ప్రధానమైన అసంఖ్యాక వర్గం—బెంగాలీలు—పై గత పది రోజులుగా మునుపెన్నడూ కనివిని ఎరుగనంతటి స్థాయిలో దవుర్జన్యకాండ జరుగుతున్నది. వందలాది ఇళ్లు నాశనం చేయబడటమో, దోపిడీపాలు కావడమో జరిగింది. వేలాది జనం ఇళ్లు విడిచి, పారిపోవలసి వచ్చింది" అని ఆ సంఘం వివరించింది.

దవుర్జన్య చర్యలను నిరోధించేందుకు, బెంగాలీమాట్లాడే అల్పసంఖ్యాక వర్గాలవారికి రక్షణ కల్పించేందుకు పట్టుదిట్టమైన చర్యలు తీసుకొనవలసిన ఆవశ్యకతను నొక్కిచెప్పేందుకు ఈ పరిస్థితులలో గవర్నర్‌వద్దకు, కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ వద్దకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపినట్లు కూడా సంఘం తెల్పింది.

అల్లర్లమూలంగా కష్ట నష్టాలపాలైన ప్రజలపరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు వెంటనే ఒకపార్లమెంటరీ ప్రతినిధివర్గాన్ని పంపాలని కేంద్ర కాంగ్రెసు ప్రతినిధివర్గం కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

ఈ ప్రతినిధివర్గం కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌ను, ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. సిన్హాను కలుసుకుని, పెక్కు దవుర్జన్యచర్యలు పోలీసుల సమక్షంలోనే జరిగినవనీ, అయినప్పటికీ వాటిని నిరోధించేందుకు వారు ఎట్టి చర్య తీసుకోలేదనీ ఆరోపించింది.

ఈ అల్లర్లను నిరోధించి, నిస్సహాయులైన బెంగాలీలను కాపాడేందుకు అస్సాంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని కచార్ జిల్లా సంగ్రామ పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ తారాపాద భట్టాచార్జీ సూచించారు.

ఫక్రుద్దీన్ కృషి

గత 12 రోజులుగా అల్లర్లు మూలంగా బ్రహ్మపుత్ర లోయలో నెలకొని ఉన్న పరిస్థితిని గూర్చి అస్సాం గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూతోనూ, ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. సిన్హాతోనూ చర్చలు జరిపిన అనంతరం కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

పరిస్థితి అదుపు చేసేందుకు కఠినమైన చర్యలు తీసుకొనవలసిందిగా శ్రీ అహ్మద్ ముఖ్యమంత్రికి సూచించినట్లు తెలిసింది.

కొన్ని జిల్లాల అధికారులు సవ్యంగా వ్యవహరించనట్లు తమకు ఫిర్యాదులు అందినవనీ, అలా తే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు మొత్తంమీద సంతృప్తికరంగానే ఉన్నవనీ శ్రీ అహ్మద్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లేముందు పత్రికా విలేఖరులకు చెప్పారు.

పరిస్థితి ఇప్పుడు విద్యార్థుల చేయి దాటి, సంఘ వ్యతిరేక శక్తుల లోయలోకి వెళ్లిందనీ, రాష్ట్రంలోని రాజకీయ నాయకులు, మంత్రులు పార్టీ విభేదాలను విస్మరించి, కల్లోలిత ప్రాంతాలకు వెళ్లి ప్రజలతో మంతనాలు జరపాలనీ శ్రీ అహ్మద్ అన్నారు.

అస్సామీ ఏకైక బోధనాభాషగా ఉండాలా, అక్కరలేదా అన్న వివాదాన్ని ప్రస్తావించి, శాంతి పునరుద్ధరించబడిన అనంతరం ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చునని ఆయన తెల్పారు.

ఇజ్రేల్‌తో ముఖాముఖిచర్చల ప్రసక్తి లేదు: ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ ప్రకటన

కైరో, అక్టోబరు 17 : ఈజిప్టు—సోవియట్ మైత్రి కీలకమైనదిగా ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్‌సాదత్ అభివర్ణిస్తూ తన ప్రధానమంత్రి అజీజిసిద్కీ మాస్కోయాత్ర విజయవంతం కావాలన్న వాంఛను వ్యక్తం చేశారు.

మొన్నరాత్రి ఈజిప్టు పార్లమెంటు సమావేశంలో సాదత్ మాట్లాడుతూ, సోవియట్ ఈజిప్టు సంబంధాలను గురించి క్లుప్తంగా ప్రసా వించి మాస్కోలోమైత్రి సంబంధాలను జాగ్రత్తగా పరిరక్షించు కోవాలని ఈజిప్టు వాంఛిస్తున్నదని చెప్పారు.

అమెరికా వైఖరిని గురించి శ్రీ సాదత్ విమర్శిస్తూ ఇజ్రేల్‌తో పోరాడుతూ అమెరికా ఘనం చెల్లించేట్టు చేయవలసిన సమయం ఆసన్నమైనదన్నారు.

ఇజ్రేల్‌తో ముఖాముఖి సంప్రతింపులకు శ్రీ సాదత్ వ్యతిరేకిస్తూ, దేశం ఇప్పుడు జీవన్మరణ సమస్యను ఎదుర్కొంటున్నదన్నారు ఇజ్రేల్ పై విజయం సాధించాలంటే, చమటను, రక్తాన్ని ఈజిప్షియన్లు ధారపోయడం ఒకరాజటే మార్గమని సాదత్ అన్నారు.

ఆసియాలో మొదటి ఆగ్ర రాజ్యంగా రూపొందుతున్న చైనాతో సంబంధాలు అభివృద్ధి చేసుకోవాలని తాను అభిలషిస్తున్నట్టు సాదత్ తెలిపారు.

నిబంధ విధానం

వెర్సా, నాసర్, టిటోలు రూపొందించిన నిబంధ విధానం పునఃపటిష్టం చేయడానికి కృషి చేసేందుకు భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, యుగోస్లావియా అధ్యక్షుడు టిటోతో తాను సంప్రతింపులు జరపగలనని సాదత్ చెప్పారు.

నిబంధ విధానం ప్రాముఖ్యతను తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

యెరుసలేం, అక్టోబరు 17 : లెబనాన్, సిరియాలపై తాము ఇటీవల జరిపిన విమాన దాడులు, అక్కడి అరబ్ గెరిల్లాలపై ప్రతీకారానికి కాక, వారి చర్యలను నిరోధించడానికి అవలంబించిన నూతన విధానంలో నాందిమాత్రమేనని, అరబ్ ప్రపంచానికి ఇజ్రేల్ హెచ్చరించింది.

ఇజ్రేల్ ప్రధాని గోల్డామీర్ నిన్న పార్లమెంటు సమావేశంలో మాట్లాడుతూ, అరబ్ విప్లవకారులపై తమ యుద్ధం తమ ఆత్మ రక్షణకు మాత్రమే పరిమితం కాదన్నారు.

గెరిల్లాలను సమర్థించే ఏ అరబ్ దేశం కూడా వారి చర్యలకు తమ బాధ్యత నుంచి తప్పించుకోజాలరని ఆమె అన్నారు.

పాలస్తీనా గెరిల్లాల ఉద్యమం పాలస్తీనా ప్రజల కోర్కెలను న్యాయబద్ధంగా ప్రతిబింబించేదని ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ చేసిన ప్రకటన పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు.

—:o:—

హెలికాప్టర్ కూలి పైలట్ మృతి

చండీగర్, అక్టోబరు 17 : ఫిరోజ్‌పూర్ జిల్లా కిల్లియన్‌వాలా సమీపంలోని ప్రత్తి పొలాలలో నిన్న క్రిమి సంహారక మందులు చల్లుతున్న ఒక హెలికాప్టర్ కూలిపోగా, పైలట్ మరణించాడని ఇక్కడకు అధికారరీత్యా అందుతున్న వార్తలు తెల్పుతున్నాయి.

వివరాలు ఇంకా అందలేదు.

జపాన్ రక్షణ పథకానికి చైనా ఆమోదం: తనాకా ప్రకటన

టోక్యో, అక్టోబరు 17 : 18 నెల్ల సాటు జపాన్‌లోనూ, విదేశాలలోనుకూడా చర్చల జరిపిన అనంతరం, జపాన్ ప్రభుత్వం, అయిదేళ్లకు సంబంధించిన భారీ రక్షణ బడ్జెటును ఆమోదించింది.

ఇక యీ బడ్జెట్‌ను జపాను పార్లమెంటు (డయెట్) పరిశీలించవలసి ఉన్నది. సర్వంసూపాధికారం గల జపానుదేశ రక్షణ అవసరాన్ని గురించి చైనా అవగాహన చేసుకొనటంతో జపాను పార్లమెంటులో రక్షణ బడ్జెటును వ్యతిరేకించే అవకాశం ప్రతిపక్షానికి బాగా సన్నగిల్లింది.

18 బిలియను డాలర్ల రక్షణ నిర్మాణ కార్యక్రమానికి జపాన్ ప్రధాని శ్రీ కకుయీ తనాకా పెకింగ్ వెళ్లటను అనంతరం తిరిగి వచ్చిన 10 రోజులలోగా ప్రభుత్వ ఆమోద ముద్రను వేశారు. ఈ బడ్జెటు ప్రస్తుత వరుస బడ్జెటులలో నాల్గవది.

ఈ సంవత్సరంలో పూర్తి అవుతున్న బడ్జెటుకు యిది రెట్టింపు ప్రమాణంలో ఉన్నది.

జపాన్ రక్షణ అవసరాలను గురించి, చైనీయులు అవగాహన చేసుకొనేట్లు తాము కృషి చేయగలిగినామని, చైనా నుంచి తిరిగి వచ్చిన రోజునే జపాన్ ప్రధాని ప్రకటించారు. జపాన్ రాజ్యాంగం స్వభావాన్నిబట్టి జపాన్ రక్షణ ఏర్పాట్లు దురాక్రమణ కొరకు కాదనే విషయం తెలుస్తుందని చైనా ప్రధాని చౌ ఎన్‌లైకు తాము నచ్చచెప్పగలిగామని భావిస్తున్నామని కూడా శ్రీ తనాకా పేర్కొన్నారు.

శ్రీ తనాకా చేసిన యీ ప్రకటనను, చైనా వారు ఇండోచైనాపై పట్టుగల సామ్రాజ్యం. రక్షణాత్మకం అంటూనూ ఆమోదించబడిన విధానం కూడా, చైనా పట్ల సంగానే ఉన్నది.

ఉచితం లెదర్ కేస్!
ఉచితం బ్యాటరీ!
ఉచితం లైసెన్స్!
ఫిలిప్స్ వండుగ కానుక*
పొందటానికి కొనండి
కొత్త ఫిలెటినా
2 బ్యాండ్లు, రు. 177/- (ఎక్సైజుతో సహా. ఇతర పన్నులు అదనం.)
* 30 నవంబరు '72 వరకే ఈ అవకాశం లభిస్తుంది.

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్
ఫిలిప్స్
ఫిలిప్స్ స్వరం, శ్రేష్ఠ స్వరం

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.